ఈనాడు అమరావతి

ఆదివారం 20 ఆగస్టు 2017 | 24 పేజీలు

ప్రేమతో పూజ



శనివారం విజయవాడ ఏలూరు రోడ్డులో ఓ ప్రైవేటు కార్యక్రమానికి వచ్చిన సినీ నటి పూజా హెగ్డే అభిమానులను అలరించింది.

ఈనాడు క్లాసిఫైడ్స్ 14 TO 18 పేజీలలో

నన్న రియల్ ఎస్టేట్స్ స్పెషల్ ఫీచర్ 5వ పేజీలో...

పట్టా భూముల్లో ఇసుక దందా 2లో

తీసి పారేశారు..!

ఎల్‌ఈడీ బల్బులు బిగించి సాధారణ బల్బులు మట్టిపాల్జేశారు

ప్రణాళిక లేని మున్సిపల్ యంత్రాంగాలు

సాధారణ ప్రజానీకానికి ఇచ్చినా మేలు

రూ. కోట్లాది విద్యుత్తు సామగ్రి వృథా

ఈనాడు-అమరావతి

నగర, పురపాలక సంఘాల్లో ఎల్‌ఈడీ దీపాలు అమర్చటంతో అప్పటి దాకా ఉన్న సాధారణ బల్బులు, ట్యూబ్‌లైట్లు ఇతర విద్యుత్తు సామగ్రి అటకెక్కింది. సగటున ఒక్కో పురపాలక సంఘంలో రూ.5-6 లక్షల విలువ చేసే సామగ్రి కొన్నాళ్ల నుంచి స్టోర్ గదుల్లోనే పోగుపడి ఉండటంతో అవి తుప్పు పట్టి చివరకు పనికిరాకుండా పోతాయనే అభిప్రాయం ఇంజినీరింగ్ వర్గాల్లోనే వ్యక్తమవుతోంది. రాజధాని జిల్లాలైన కృష్ణా, గుంటూరు రెండు చోట్లా నగర, పురపాలక సంఘాల్లో మూలుగుతున్న ఈ సామాగ్రి విలువ సుమారు రూ.5 కోట్ల దాకా ఉంటుందని అంచనా. ఎల్‌ఈడీ బల్బులు బిగించే సమయంలోనే ఇవి అందుబాటులోకి వచ్చేనాటికి పాత బల్బులు, ఇతర సామాగ్రిని ఏం చేయాలో మార్గదర్శకాలిస్తామన్న పురపాలకుల మాట నీటి మూటయ్యింది. ఇప్పటి దాకా వాటిని ఏం చేయాలో చెప్పకపోవటంతో స్టోర్ గదుల్లో.. అవి లేని చోట కార్యాలయం ఆరుబయట పడేయటంతో అవి ఎండకు ఎండుతూ వర్షానికి తడిసి దెబ్బతింటున్నాయి.

మూలన పడేసిన బల్బులు, ట్యూబ్‌లైట్లను గ్రామాల్లో వీధి దీపాలుగా వినియగించుకున్నా కొంతవరకు నిధులు ఆదా అవుతాయి. ఇవి మొత్తం వినియోగించాకే గ్రామాలకు **(మిగతా 23లో)**



ఇవి గుడివాడ పట్టణం పెద ఎరుకపాడులోని ప్రధాన తాగునీటి సరఫరా కేంద్రం స్టోర్‌రూంలో భద్రపర్చిన 3800 ఎస్‌వీల్యాంపులు, ఎంవీ ల్యాంపులు, సాధారణ ట్యూబులైట్లు. వీటి విలువ సుమారు రూ.6లక్షలు. విద్యుత్ ఆదా చేసే నిమిత్తం ఎనర్జీ ఎఫిషియంట్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలో దాదాపు 4900 ఎల్‌ఈడీ దీపాలు ఏర్పాటు చేయగా పాతవాటిని ఇదిగో ఇలా వదిలేశారు. వీటిని ఇలాగే మరికొన్ని రోజులు పడేసి ఉంచితే తుక్కుకు తప్ప ఎందుకూ పనికిరావు.

- ఒక్క విజయవాడ నగరపాలక సంస్థలోనే 30,600 స్తంభాల నుంచి తీసిన సాధారణ బల్బులు, ఇతరత్రా సామగ్రి విలువ రూ.2 కోట్ల దాకా ఉంటుందని అంచనా వేశారు.
- బందరు నగరపాలక సంస్థలో 17 వేల వీధి దీపాలు ఉండగా వాటి నుంచి తీసిన సామగ్రి విలువ రూ.52 లక్షల దాకా ఉంటుందని తేల్చారు.
- గుంటూరు నగరపాలక సంస్థలో 22,570 స్తంభాలపై తీసిన బల్బులు, అప్పటికే కొనుగోలు చేసి వినియోగించని సామగ్రి విలువ రూ.78 లక్షల దాకా ఉంటుందని గుర్తించారు.

అమ్మో.. అరటి!



- దజను చక్కెరకేళీ రూ.100 పైమాటే
- డిమాండుకు అనుగుణంగా లేని సరఫరా
- పెరిగిన ధరలతో ప్రజలు బెంబేలు

23లో

దూరవిద్య ద్వారా పది, ఇంటరు చదువుకునే అవకాశం

గుడివాడ,న్యూస్‌టుడే: దూర విద్య ద్వారా పది, ఇంటర్ చదువుకునే అవకాశాన్ని విద్యాశాఖ కల్పించిందని స్టేట్ కోఆర్డినేటర్ ఎన్.అక్బర్ అలీ పేర్కొన్నారు. స్థానిక నవ ప్రహర్ష ఒకేషనల్ జూనియర్ కళాశాల, బాబూ సిద్ధార్థ కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చైతన్య ర్యాలీని ఆయన నెహ్రూచౌక్ నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటి వరకు 7లక్షల మంది పది, ఇంటర్ చదువుకున్నారని, అందులో 5 లక్షల మంది ఉత్తీర్ణులయ్యారని వివరించారు. జిల్లాలో గత ఏడాది 3,900 మంది దూరవిద్య ద్వారా చదువుకున్నారని, ఈ ఏడాది 6వేల మందికి చేర్చుకునేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా కోఆర్డినేటర్ ఎన్.నాగమల్లేశ్వరరావు తెలిపారు. పాఠశాలలో డ్రాపౌట్స్ అయిన విద్యార్థులు కూడా దూర విద్యద్వారా చదువుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో నవ ప్రహర్ష జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జె.అనిల్‌ప్రసాద్, బాబూ సిద్ధార్థ జూనియర్ కళాశాల కోఆర్డినేటర్ శ్రీవెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

మూడో రోజు 68 మందికి ప్రవేశాలు

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: బైపీసీ స్ట్రీమ్ కోర్సుల్లో భాగంగా వ్యవసాయ అనుబంధ విభాగాల బీఎస్సీ పట్టభద్రుల కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహిస్తున్న కౌన్సెలింగ్‌లో ఓపెన్ కేటగిరి అభ్యర్థులకు కౌన్సెలింగ్ పూర్తయింది. మూడో రోజు శనివారం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం లాంఫాం ఆడిటోరియంలో ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టరు శివశంకర్ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ జరిగింది. 614 మంది అభ్యర్థులను పిలవగా 320 మంది హాజరయ్యారు. వీరిలో వ్యవసాయ విద్య బీఎస్సీలో 42 మంది, ఉద్యాన బీఎస్సీలో 19, బీఎఫ్ఎస్సీలో 3, బీటెక్ (ఆహార సాంకేతిక)లో 4 సీట్లు మొత్తం 68 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారు. ఆదివారం ఉదయం 9.30 గంటలకు రైతుల కోటాలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు కౌన్సెలింగ్ జరుగనుంది.

పట్టా భూముల్లో ఇసుక దందా..!



లంక భూముల్లో యథేచ్ఛగా తవ్వకాలు

రైతుల పేరుతో ఇసుక మాఫియా

హైదరాబాద్‌కు అక్రమ రవాణా

రైతుల అభ్యంతరం.. నిరసనలు

ఈనాడు, అమరావతి

ఈ చిత్రంలోని ఇసుక మేటలు పరిశీలించారా..! కృష్ణా నదిలో కరకట్టకు సుమారు 6 కిలోమీటర్ల దూరంలో ఉన్న మేటలు ఇవి. విశేషం ఏమిటంటే పట్టాభూముల్లో వేసిన ఈ మేటలను తొలగించేందుకు రైతులు దరఖాస్తు చేసి అనుమతులు పొందారు. ప్రస్తుతం ఇవి వివాదాస్పదమయ్యాయి. పట్టాభూముల పేరుతో ఇసుక తవ్వకాలకు ప్రయత్నాలు జరుగుతున్నాయనేది ప్రధాన ఆరోపణ.

ఇసుక నిత్యావసర వస్తువుగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం ఖజానాకు వచ్చే రూ.వందల కోట్ల ఆదాయాన్ని వదులుకొని ఉచితం చేసినా సామాన్యులకు మాత్రం అందడం లేదు. అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా జరుగుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రేవులు ఏర్పాటవుతున్నాయి. ఇతర ప్రాంతాలకు అక్రమ రవాణా చేస్తున్నారు. కృష్ణా జిల్లాలో పట్టాభూముల పేరుతో ఇచ్చిన అనుమతులపై పలు ఆరోపణలు వస్తున్నాయి. ఇసుక వ్యాపారులతో అధికారులు కుమ్మక్కై అనుమతులు ఇస్తున్నారని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయానికే ఫిర్యాదులు అందాయి. దీంతో నిఘా వర్గాలు రంగంలోకి విచారణ ప్రారంభించడం చర్చనీయాంశమైంది.

ఇదీ పరిస్థితి..!

- పట్టా భూముల పేరుతో ఇసుక మాఫియా అక్రమ తవ్వకాలకు తెరతీసింది. గుంటూరు, కృష్ణా జిల్లాలో అనుమతులు ఉన్న రేవులతో పాటు పట్టాభూముల్లో తవ్వకాలు జరిపి ఇసుక అమ్మకాలు జరుపుతున్నారు. స్థానికంగా అంతగా ధరలు లేవు. కానీ హైదరాబాద్‌కు తరలిస్తే భారీగా గిట్టుబాటు అవుతోంది. విజయవాడ, గుంటూరు పరిసర ప్రాంతాల్లోనూ ఇసుక ధరలు ఎక్కువగానే ఉన్నాయి. ఇటీవల సీఎం దీనిపై సమీక్షించి రవాణా లోడింగ్ ఛార్జీలను నిర్ణయించారు. కానీ అంతగా అమలు కావడం లేదని చెబుతున్నారు.
- కృష్ణా జిల్లాలో 15 ఇసుక రేవులకు అనుమతులు ఉన్నాయి. ఈ రేవుల నుంచే తవ్వకాలు జరిపి తీసుకెళ్లాల్సి ఉంటుంది. ఉచితం కావడంతో ఎవరైనా సరే తవ్వకాలు చేయవచ్చు. కానీ అనధికారికంగా అయా రేవులు కొంతమంది గుప్పిట్లో ఉన్నాయి. లోడింగ్, రవాణా ఛార్జీల పేరుతో ఇసుక అమ్మకాలు జరుపుతున్నారు. 11 ప్రాంతాల్లో పట్టా భూముల్లో తవ్వకాలకు అనుమతులు ఇచ్చారు. మరో 5 ప్రాంతాల్లో డీసిల్టింగ్ రేవులకు అనుమతులు ఇచ్చారు. ఇంకా మరో 7 దరఖాస్తులు పట్టాభూముల్లో తవ్వకాలకు అనుమతులు ఇవ్వాల్సి ఉంది.
- గుంటూరు జిల్లాలో ఏడు రేవులకు అనుమతులు ఇచ్చారు. 19 ప్రాంతాల్లో ఓపెన్ తవ్వకాలకు డీసిల్టింగ్ పేరుతో అనుమతులు ఇచ్చారు. అంటే మొత్తం 26 రేవులకు అనుమతులు ఉన్నాయి. పట్టా భూముల్లో 15 అనుమతులు ఇచ్చారు. మరో 10 వరకు పెండింగ్‌లో ఉన్నాయి.
- సాధారణంగా పట్టాభూముల్లో ఇసుక మేటలు వరదలు వచ్చిన సమయంలో వేస్తాయి. నిబంధనల ప్రకారం పంటపొలాల్లో ఉంటేనే మేటలు తొలగించేందుకు అనుమతు ఇస్తారు.
- నిబంధనల ప్రకారం ఆభూములు సారవంతమైనవై ఉండాలి. ఇసుక మేటలు తొలగించిన తర్వాత సేద్యం చేయాలి. దీనికి ధ్రువీకరణ ఉండాలి. వరదలు వచ్చిన సమయంలో ఎక్కువగా ఇసుక మేటలు వేస్తాయి.

దేవరపల్లి వివాదం ఇదీ..!

కృష్ణా జిల్లా తోట్లవల్లూరు మండలం దేవరపల్లిలో సుమారు 3.50 ఎకరాల భూముల్లో ఇసుక మేటలను తొలగించేందుకు గనుల శాఖ అనుమతులు జారీ చేసింది. కృష్ణా నదిలో మధ్యలో లంకల్లో, కరకట్ట నుంచి సుమారు ఆరు కిలోమీటర్ల దూరంలో ఈ భూములు ఉన్నాయి. అక్కడ సర్వే నెంబరు 212లో ఇద్దరు రైతులు తమ భూముల్లో ఇసుక మేటలు వేసినందున వాటిని తొలగించి సేద్యం చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని దరఖాస్తు చేశారు. దీనిపై వ్యవసాయశాఖ అధికారులు ధ్రువీకరించడంతో రెవెన్యూ అధికారులు తనిఖీ చేసి నిర్భ్యంతర పత్రం ఇవ్వాల్సి ఉంటుంది. దీనికి గనుల శాఖ నుంచి అనుమతి ఇస్తారు. అయితే పరిసర ప్రాంత రైతుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటారు. ఇలా ఈ నెల 2న గుదిబండ సీతారామిరెడ్డి, బి.కృష్ణారెడ్డి అనే వ్యక్తులు అనుమతులు పొందారు. ఇది వివాస్పదం అయింది. వాస్తవానికి అక్కడ మేటలు తొలగించడం వల్ల పక్కనే ఉన్న తమ పొలాలకు ఇబ్బంది వస్తుందని ముంపునకు గురవుతాయని, కోతకు గురవుతాయని రైతులు కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. అయినా చర్యలు లేకపోవడంతో సీఎం కార్యాలయానికి ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరపాలని కలెక్టర్‌ను ఆదేశించారు. అక్కడ ఇసుక తవ్వకాలకు అవకాశం లేదని ఆపేరుతో అక్రమ రవాణా చేయాలనేది ఇసుక మాఫియా ప్రణాళికగా రైతులు ఫిర్యాదు చేస్తున్నారు.

ఇక్కడేం జరుగుతుందంటే..?

రైతులతో ఇసుక వ్యాపారులు దరఖాస్తులు చేయించి వాటిని అనుమతులుగా చూపించి రవాణా చేస్తున్నారు. అయినా నిబంధనల ప్రకారం ఇసుక జిల్లా సరిహద్దులు దాటకూడదు. కానీ జాతీయ రహదారిపై దర్జాగా రవాణా చేస్తున్నారు. పట్టా భూమల అనుమతులు తీసుకొని పక్కనే ఉన్న నదుల్లోనూ తవ్వకాలు జరుపుతున్నారు. కృష్ణా నదిలో లంక భూములు ఎక్కువగా ఉన్నాయి. ఈభూముల్లో అరటి, మొక్కజొన్న ఇతర పంటలు సాగు చేస్తుంటారు. ఇవి సీజన్‌లోనే సాగు చేస్తారు. అయితే ఎక్కువగా ఇసుక ఉన్న ప్రాంతాల్లో భూములు సారవంతంగా ఉండవు. వాటిని సేద్యం చేయలేని పరిస్థితి. అయినా అనుమతులు పొందుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. కృష్ణా జిల్లాలో తోట్లవల్లూరు, పమిడి ముక్కల, చల్లపల్లి మండలాల్లో ఇలాంటి అనుమతులు ఎక్కువగా ఇచ్చారు. ఇసుక మేటల పేరుతో ఇసుక మాఫియా తవ్వకాలు జరపడంతో పలు సమస్యలు ఉత్పన్న మవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సంయుక్త విచారణకు ఆదేశం..!

దేవరపల్లి సంఘటనపై జిల్లా కలెక్టరు సంయుక్త విచారణకు ఆదేశించారు. ఆ భూముల్లో మట్టి నమూనాలు పరీక్షలు చేయాలని ఆదేశించారు. అక్కడి భూములు పంటలు వేసేందుకు అవకాశం ఉంటేనే మేటలు తొలగించేందుకు అనుమతులు ఇవ్వాలని సూచించారు. శనివారంనాడు మట్టి నమూనాలకు వెళ్లాల్సి ఉంది. కానీ కొంతమంది రెవెన్యూ అధికారులు అడ్డుపడినట్లు ఆరోపణలు వస్తున్నాయి. వర్షం వల్ల వెళ్లలేదని గనుల శాఖ సహాయ సంచాలకులు సుబ్రహ్మణ్యం 'ఈనాడు'తో చెప్పారు. రైతుల అభ్యంతరం ప్రకారం ప్రస్తుతం ఇసుక తవ్వకాలను నిలిపివేశామని చెప్పారు.

నిబంధనల ప్రకారమే..!

తోట్ల వల్లూరు మండలంలో రెవెన్యూ అధికారులు నిరభ్యంతర పత్రం ఇచ్చారని, క్షేత్రస్థాయి పరిశీలన తర్వాత అనుమతులు ఇచ్చామని గనులు, భూగర్భ శాఖ సహాయ సంచాలకులు సుబ్రహ్మణ్యం వివరణ ఇచ్చారు. ప్రస్తుతం వ్యవసాయ శాఖ అధికారులతో తనిఖీ చేసి మట్టి నమూనాలు పరిశీలించనున్నామని సారవంతమైన భూములుగా ధ్రువీకరిస్తేనే అనుమతులు ఇస్తామని చెప్పారు. ప్రస్తుతం నిలిపివేశామని చెప్పారు.

ఏపీ మాదిగ ఐకాస ఏర్పాటు

గాంధీనగర్ (విజయవాడ) న్యూస్‌టుడే: ఎస్సీ రిజర్వేషన్ల హేతుబద్ధీకరణ సాధన, మాదిగలు, ఉపకులాల సంక్షేమం సమగ్రాభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ మాదిగ సంఘాల ఐకాసను ఏర్పాటు చేసినట్లు ఐకాస అధ్యక్షుడు పి.కృపాకర్‌మాదిగ తెలిపారు. శనివారం విజయవాడలో ప్రెస్ క్లబ్‌లో కొత్తగా ఐకాస ఏర్పాటు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ మాదిగ ఐకాస ఏ రాజకీయ పార్టీకి అనుబంధం కాదని స్వతంత్రంగా తమ కార్యకలాపాలు కొనసాగిస్తామని ప్రకటించారు. ఐకాస ముఖ్యకన్వీనర్‌గా టి.రవీంధ్రనాథ్ ఠాగూర్, ముఖ్యసలహాదారుడిగా డాక్టర్ తెన్నేటి జయరాజు, కన్వీనర్లుగా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పేరుపోగు వెంకటేశ్వర రావు మాదిగతో పాటు మరో 18మందిని నియమించినట్లు తెలిపారు.

ప్రపంచస్థాయి పోలీసు క్రీడల్లో పతకాలు

విజయవాడ పోలీస్ స్విమ్మర్‌కు సీపీ అభినందనలు



కుటుంబసభ్యులతో పాటు పోలీస్ కమిషనర్ గౌతం సవాంగ్‌ను కలుసుకున్న స్విమ్మర్ తులసీ చైతన్య

విజయవాడ నేరవార్తలు, గన్నవరం, న్యూస్‌టుడే: అమెరికాలోని లాస్‌ఏంజెల్స్‌లో ఈ నెల 6 నుంచి 17 వరకు జరిగిన ప్రపంచ స్థాయి పోలీసు క్రీడలు-2017లో ఒక బంగారుపతకం, 6 వెండి పతకాలు, 1 కాంస్య పతకం సాధించి అంతర్జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్‌తో పాటు విజయవాడ పోలీస్ శాఖ గౌరవ ప్రతిష్ఠలు ఇనుమడింపజేసిన విజయవాడ హెడ్‌కానిస్టేబుల్ మోతుకూరి తులసిచైతన్య (హెచ్‌సీ 2410)ను విజయవాడ పోలీస్ కమిషనర్ గౌతం సవాంగ్ అభినందించారు. లాస్‌ఏంజిల్స్‌లో జరిగిన ఈ పోటీల్లో 76 దేశాల నుంచి దాదాపు 10వేల మంది క్రీడాకారులు వివిధ విభాగాల్లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో తులసీచైతన్య 8 పతకాలు సాధించారు. తులసీచైతన్య శనివారం ఉదయం విజయవాడకు చేరుకోగా ఆయనకు గన్నవరం విమానాశ్రయంలో విజయవాడ డీసీపీ బ్రహ్మారెడ్డి, ఏసీపీ రాజీవ్ కుమార్, క్రీడా విభాగ ఎస్సై అరుణ్ శ్రీనివాస్, పలువురు క్రీడాకారులు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. తులసీ చైతన్య 2012లో విజయవాడ పోలీస్‌శాఖలో కానిస్టేబుల్‌గా చేరారు. తులసీ చైతన్య తండ్రి రామకృష్ణారావు విజయవాడ పోలీస్ కమిషనరేట్‌లో స్పెషల్‌బ్రాంచి హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. పతకాలు సాధించిన తులసీ చైతన్యను పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు. విజయవాడ పోలీస్‌శాఖతో పాటు రాష్ట్ర పోలీసుశాఖ గౌరవ ప్రతిష్ఠలను ఇనుమడింపజేసేలా ఈత పోటీల్లో పతకాలు సాధించిన తులసీ చైతన్యను విజయవాడ పోలీస్ కమిషనర్ గౌతం సవాంగ్ ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తిని ప్రదర్శించి మరిన్ని పతకాలు సాధించి నగరానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

సాధించిన పతకాలు ఇవే

బంగారుపతకం: 200 మీటర్ల వ్యక్తిగత మిడ్‌లే పోటీ

రజత పతకాలు: 400 మీటర్లు ఫ్రీస్టైల్, 800 మీటర్లు ఫ్రీస్టైల్, 1500 మీటర్లు ఫ్రీస్టైల్, 4×50 మీటర్లు ఫ్రీస్టైల్ రిలే (బృందం), 4×50 మీటర్లు మిడ్‌లే రిలే (బృందం), 3.2 కిలో మీటర్ల ఓపెన్ వాటర్

రజత పతకం: 100 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్

ప్రధాన మంత్రి ఉపాధి హామీ పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

ఆటోనగర్ (విజయవాడ), న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి ఉపాధి హామీ పథకంలో భాగంగా వస్తువుల తయారీ, సర్వీసింగ్ పరిశ్రమల స్థాపనకు ఔత్సాహికుల నుంచి దరఖాస్తులను కోరుతున్నట్లు జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఎ.సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. పథకంలో భాగంగా వస్తువుల తయారీ పరిశ్రమలకు రూ.25 లక్షల వరకు, సర్వీసింగ్ పరిశ్రమలకు రూ.10 లక్షల వరకు అర్హత ఉందన్నారు. పట్టణ, గ్రామ పరిధిలో ఉన్న వారు జిల్లా పరిశ్రమల కేంద్రానికి, గ్రామ పరిధిలో ఉన్న వారు ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్, ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు వారికి దరఖాస్తులు అందజేయాలన్నారు. అర్హత కలిగిన వారు తమ దరఖాస్తులను www.kviconline.gov.in వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా చేసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాల కోసం ఖాదీ విలేజి ఇండస్ట్రీస్ కమిషన్-9849712900, ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు-940814620, జిల్లా పరిశ్రమల కేంద్రం-8885094095 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

నేడు గుంటూరులో అవగాహన సదస్సు

గవర్నర్‌పేట (విజయవాడ), న్యూస్‌టుడే: గుంటూరు, కృష్ణా జిల్లా సైకాలజిస్టుల సమావేశం ఆదివారం ఉదయం 9.30 గంటలకు గుంటూరులో జరుగుతుందని ప్రొగ్రెసివ్ సైకాలజిస్టుల సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ హిప్నో కమలాకర్ శనివారం తెలిపారు. ఈ సమావేశంలో హిప్నాటిజం, న్యూరో లింగ్విస్టిక్ ప్రోగ్రామింగ్ అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గుంటూరు పాత బస్టాండ్ సెంటరులోని ఊర్దు బాలుర హైస్కూలులో ఆదివారం ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు.

నేటి నుంచి అండర్-19 క్రికెట్ టోర్నీ



విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ఆంధ్రా క్రికెట్ సంఘం (ఏసీఏ) ఆధ్వర్యంలో ఈ నెల 20 నుంచి 30వ తేదీ వరకు మూలపాడులోని డాక్టర్ గోకరాజు లైలా గంగరాజు ఏసీఏ క్రికెట్ కాంప్లెక్స్‌లో 'పాపులర్ ట్రోఫీ' కోసం అండర్-19 క్వాడ్రాంగులర్ క్రికెట్ టోర్నీ (మూడు రోజుల) నిర్వహిస్తున్నామని ఏసీఏ ప్రధాన కార్యదర్శి చుక్కపల్లి అరుణ్‌కుమార్ తెలిపారు. ఈ టోర్నీలో బెంగాల్, ఛత్తీస్‌గఢ్ జట్లతో పాటు ఆంధ్రా బ్లూ, ఆంధ్రా గ్రీన్ జట్లు తలపడతాయన్నారు. ఏసీఏ నుంచి పాల్గొనే ఆంధ్రా బ్లూ, గ్రీన్ జట్ల సభ్యుల వివరాలను ఆయన వెల్లడించారు. ఈ నెల 20న దేవినేని వెంకట రమణ ప్రణీత స్మారక క్రికెట్ మైదానంలో ఛత్తీస్‌గఢ్, బెంగాల్ జట్ల మధ్య, చుక్కపల్లి పిచ్చయ్య స్మారక క్రికెట్ మైదానంలో ఆంధ్రా గ్రీన్, ఆంధ్రా బ్లూ జట్ల మధ్య మ్యాచ్‌లు జరుగుతాయి.

★ **ఆంధ్రా గ్రీన్ జట్టు:** పి.గిరినాథ్‌రెడ్డి (కెప్టెన్), కేఎన్‌పృథ్వీరాజ్ (వైస్ కెప్టెన్, వికెట్ కీపర్), ఎస్.తరుణ్ (వికెట్ కీపర్), ఎంవీసాయివర్ధన్, సీహెచ్‌జోగేష్, వై.సందీప్, ఎస్.నూర్‌బాషా, సంపత్‌కుమార్, బి.వర్షిత్‌రెడ్డి, సీహెచ్‌వీఎస్‌కౌశిక్, సీవీభరద్వాజ్, పీవీఎస్ఎన్‌రాజు, ఎస్.దినేష్ చంద్ర, జె.దుర్గాకుమార్, ఎస్.ముద్దస్సార్, ఎం.ఆంజనేయులు, ఎ.శివరామరాజు. ఈ జట్టుకు కోచ్‌గా ఎన్.నిర్మల్‌కుమార్, ట్రైనర్‌గా బి.బొమ్మన్న నియమితులయ్యారు.

★ **ఆంధ్రా బ్లూ జట్టు:** కె.మహీప్‌కుమార్ (కెప్టెన్), ఎంఎప్రణీత్ (వైస్ కెప్టెన్, వికెట్ కీపర్), యు.అరుణ్‌సాయి (వికెట్ కీపర్), టి.వంశీకృష్ణ, ఎం.వికాస్, ఎం.హర్షవర్ధన్, ఎస్.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, బి.మునీష్ వర్మ, వి.సాంబశివ, ఎండీ అన్వర్ రజాక్, ఎస్ఎండీరఫీ (వైస్ కెప్టెన్), వై.ప్రమోద్, కె.రెడ్డి గిరీష్, ఎస్.ఆశిష్, బీఎస్‌వినయ్‌కుమార్, బి.సాత్విక్. ఈ జట్టుకు కోచ్‌గా వి.నాగిని కుమార్, ట్రైనర్‌గా దినేష్ నియమితులయ్యారు.

ఆలిండియా రైల్వే అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో..

బెజవాడ డివిజన్ అథ్లెట్లకు పతకాల పంట

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: తమిళనాడులో ఈ నెల 17 నుంచి మూడు రోజుల పాటు జరిగిన ఆలిండియా రైల్వే అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో బెజవాడ డివిజన్‌కు చెందిన పలువురు అథ్లెట్లు ద.మ.రైల్వే జట్టుకు ప్రాతినిధ్యం వహించి పలు పతకాలు కైవసం చేసుకున్నారని వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ (స్పోర్ట్స్) ఎన్.అర్జునరావు తెలిపారు. బెజవాడ డివిజన్‌కు చెందిన అఖిల, సౌమ్య, కార్తీకలతో పాటు సికింద్రాబాద్ డివిజన్‌కు చెందిన హరితలతో కూడిన 4100 మీటర్ల మహిళా రిలే జట్టు పసిడి పతకాన్ని సొంతం చేసుకుంది. వ్యక్తిగత విభాగంలో సౌమ్య హెప్టాథ్లాన్‌లో కాంస్యం పతకం కైవసం చేసుకోగా..అఖిల 100 మీటర్ల పరుగులో నాలుగో స్థానం, కార్తీక ట్రిపుల్ జంప్‌లో నాలుగో స్థానంలో నిలిచారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీఆర్ఎం ఆర్.ధనుంజయులు, ఏడీఆర్ఎం కె.వేణుగోపాలరావు అథ్లెట్లను అభినందించారు.



పతకాలు సాధించిన బెజవాడ డివిజన్ అథ్లెట్లతో కోచ్ రామిరెడ్డి

పచ్చదనం పెంపు ప్రజలందరి బాధ్యత: కోడెల



సభాపతి కోడెలకు మొక్క అందజేస్తున్న నిర్వాహకులు

విజయవాడ: మారుతున్న వాతవరణ పరిస్థితులు, పెరుగుతున్న కాలుష్యం నుంచి సకల ప్రాణకోటిని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటి సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలని రాష్ట్ర శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాద్ అన్నారు. నగరంలోని హోటల్ మురళీ ఫార్చ్యూన్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సుందరీకరణ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 20 శాతం ఉన్న ఆటవీ భూమిని 40 శాతానికి పెంచడానికి ప్రతి ఏడాది లక్ష మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రస్తుతం పెరుగుతున్న పట్టణీకరణ వల్ల చెట్లను ఎక్కువగా కొట్టేస్తున్నామని, దీంతో గాలిలో ప్రాణవాయువు శాతం తగ్గిపోతుందన్నారు. ఎక్కడైనా తప్పనిసరి పరిస్థితుల్లో మొక్కలను తొలగించాలి వస్తే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని చెట్లను ఒకచోట నుంచి మరో చోటకు తరలించాలని సూచించారు. చెట్లను నరికే వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటే కొంత వరకు చెట్లను కాపాడే అవకాశం ఉందన్నారు. నగర మేయర్ కోనేరు శ్రీధర్ మాట్లాడుతూ విజయవాడ నగరంలో ఒకప్పుడు చింతచెట్లు బాగా ఉండేవని, నగరీకరణలో భాగంగా వాటిని కోల్పోవాల్సి వచ్చిందన్నారు. ఇప్పుడున్న సాంకేతిక పరిజ్ఞానం అప్పుడు ఉన్నట్లైతే ఆ చెట్లను కాపాడుకునే వాళ్లమని చెప్పారు. ప్రస్తుతం ఎక్కడైనా మొక్కలు తొలగించాల్సి వస్తే నగరంలో 240 మున్సిపాలిటి స్థలాలున్నాయని, వాటిలో నాటేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ గ్రీనరీ, బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఎండీ. చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరి భాగస్వామ్యంతో చెట్లను నరకకుండా ఒక చోట తీసి మరొక చోట నాటే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ ఎండీ మల్లికార్జునరావు, ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ అమరావతి చాప్టర్ ఛైర్మన్ విజయసాయి, సి.ఐ.ఐ డిప్యూటి డైరెక్టర్ జనరల్ ఎస్.రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

రూ.2,097 చెల్లిస్తే ఆరోగ్య, ప్రమాద బీమా సౌకర్యం

హోంగార్డుల డీఎస్పీ రామకృష్ణ



మాట్లాడుతున్న హోంగార్డ్సు డీఎస్పీ రామకృష్ణ

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : హోంగార్డుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ప్రత్యేక పథకాలను అందుబాటులోకి తీసువచ్చిందని ఆయా పథకాలపై అవగాహన పెంచుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని గుంటూరు, విజయవాడ, కృష్ణా జిల్లాల హోంగార్డ్సు డీఎస్పీ రామకృష్ణ అన్నారు. శనివారం గుంటూరులోని పోలీసు కళ్యాణమండపంలో హోంగార్డ్సుకు ప్రత్యేకంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ హోంగార్డులు యేడాదికి రూ. 2,097లు ప్రీమియం చెల్లించి గ్రూపు జనతా బీమా, గ్రూపు మెడికల్ బీమా పాలసీ నమోదు చేసుకోవాలన్నారు. ఆ పాలసీ నమోదు చేసుకున్న వారిలో ఎవరైనా ప్రమాదంలో మృతి చెందితే రూ. 2 లక్షలు, శాశ్వత అంగవైకల్యం కలిగితే రూ. లక్ష నగదు వస్తుందన్నారు. గ్రూపు మెడికల్ పాలసీ కింద ఆరోగ్య సేవలకు రూ.50 వేలు అందిస్తారన్నారు. ప్రమాదకరమైన శస్త్రచికిత్సల సమయంలో సంక్షేమ నిధి నుంచి అదనపు నగదు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ మెహర్‌బాబా, ఆర్ఐలు కృష్ణ, విజయసారధి పాల్గొన్నారు.


కారం మిల్లులపై

విస్తృత దాడులు



కారం మిల్లులో నమూనాలు సేకరిస్తున్న ఆహార భద్రత సంయుక్త కమిషనర్ కె.ఎన్ స్వరూప్, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ పూర్ణచంద్రరావు, మిర్చియార్డు ఛైర్మన్ మన్నవ సుబ్బారావు, కార్యదర్శి దివాకర్

మిర్చియార్డు, న్యూస్‌టుడే: గుంటూరు మిర్చియార్డు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న కారం మిల్లులపై ఆహార భద్రత అధికారులు విస్తృతంగా దాడులు నిర్వహించారు. సంయుక్త కమిషనర్ కె.ఎన్ స్వరూప్ ఆధ్వర్యంలో అధికారులు ఏకకాలంలో కారం మిల్లులు, శీతల గిడ్డంగులపై దాడులు నిర్వహించారు. మంత్రి పుల్లారావు ఎప్పుడు తనిఖీలు నిర్వహించినా కనీసం 15 నిమిషాలు ముందుగానే మీడియాకు తెలియజేస్తారు. మరి ఆహార భద్రత అధికారులు ఇంత పెద్ద ఎత్తున కారం మిల్లులపై దాడులు చేస్తూ సమాచారం ఏమాత్రం బయటకు పొక్కనివ్వకుండా గుట్టుచప్పుడు కాకుండా 40 నమూనాలు తీశారు. చివరకు మీడియా ప్రతినిధులు ఆహార భద్రత అధికారులు దాడులు చేస్తున్నారన్న సమాచారం అందుకుని మిర్చియార్డు



ఈ తాలు కాయలతోనే కారం తయారీ

ఎదురుగా ఉన్న లక్ష్మీగణపతి ఇండస్ట్రీస్ కారం మిల్లు వద్దకు వెళ్లారు. అక్కడ తాలు కాయలతో కారం తయారు చేస్తున్నట్లు తేల్చారు. మిర్చియార్డు వద్ద శాంపిల్స్ తీస్తున్న విషయం తెలుసుకుని మిర్చియార్డు ఛైర్మన్ మన్నవ సుబ్బారావు, కార్యదర్శి దివాకర్ అక్కడకు చేరుకుని ఆహార భద్రత అధికారులతో కలసి తనిఖీలు నిర్వహించారు. ఆహారభద్రత సంయుక్త కమిషనర్ కె.ఎన్ స్వరూప్, కృష్ణా జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ పలు కారం మిల్లులపై దాడులు నిర్వహించి 40 శాంపిల్స్ సేకరించామన్నారు. శీతలగిడ్డంగుల్లో కల్తీకారం బస్తాలు లేనట్లు తమ పరిశీలనలో వెల్లడైందన్నారు. లక్ష్మీగణపతి కారం మిల్లుల్లో ఒక్కచోటే తాలు కాయలతో కారం తయారు చేస్తున్నట్లు తేలిందని చెప్పారు. గతంలో వలే చైనా కారం పిప్పిని కారంలో కలపడం లేదని వివరించారు. గతేడాది నవంబర్‌లో 93 నమూనాలు సేకరించగా అందులో 30 ఆరోగ్యానికి అత్యంత హానికరం(అన్‌సేఫ్), 28 నాణ్యత ప్రమాణాలు పాటించడంలేదని (సబ్‌స్టాండర్డ్) వచ్చాయని వెల్లడించారు. 18 మంది పై క్రిమినల్ కేసులు నమోదు చేశామని, 38 జాయింట్ కలెక్టర్ కోర్టులో కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. కల్తీకారం ఏ కేసు నీరుగారలేదని చెప్పుకొచ్చారు. యార్డు ఛైర్మన్ సుబ్బారావు మాట్లాడుతూ కల్తీకారం తయారు చేస్తున్నట్లు తేలితే మార్కెటింగ్ శాఖ పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. లైసెన్సులు రద్దు చేసి వ్యాపారం చేయకుండా చూస్తామని, కారం మిల్లును కూడా సీజ్ చేయిస్తామని స్పష్టం చేశారు. కల్తీకారం ఘటనలో ఎవ్వరినీ ఉపేక్షించేదిలేదన్నారు. కల్తీకారం మార్కెటింగ్ చేస్తున్న వారిపై క్రిమినల్ చర్యలు చేపట్టడంతో పాటు మంత్రి పుల్లారావుతో చర్చించి పీడీయాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామన్నారు. కార్యదర్శి దివాకర్ మాట్లాడుతూ యార్డు పరిధిలో లైసెన్స్ తీసుకుని కల్తీకారం తయారు చేస్తుంటే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ గౌస్‌మొహిద్దీన్, విశాఖ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

హెడ్‌కానిస్టేబుల్‌పై దౌర్జన్యం

రక్షక్‌వాహనం అద్దం ధ్వంసం

తాడేపల్లి, న్యూస్‌టుడే: గస్తీలో ఉన్న హెడ్‌కానిస్టేబుల్‌పై ఒకరు దౌర్జన్యం చేసిన సంఘటన శనివారం ఉదయం తాడేపల్లి మండలం కొలనుకొండ వద్ద జరిగింది. తాడేపల్లి పోలీసుఠాణాకు చెందిన హెడ్‌కానిస్టేబుల్ ప్రకాష్, రక్షక్ వాహనం డ్రైవర్ రామ్‌ప్రసాద్‌తో గస్తీ తిరుగుతున్నారు. మండలంలోని కొలనుకొండ వద్ద రహదారి పక్కనే ఒక ప్రైవేటు సంస్థకు చెందిన డెయిరీ తెరచి ఉంది. దానిని మూసివేయాలని సూచించారు. ఈ సందర్భంగా డెయిరీలో ఉన్న గోపిరెడ్డి అనే వ్యక్తి హెడ్‌కానిస్టేబుల్ ప్రకాష్‌పై దౌర్జన్యం చేసి వాహనం అద్దాన్ని ధ్వంసం చేశారని పోలీసులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

కళాశాల బస్సును ఢీకొట్టిన ఆయిల్ ట్యాంకర్

ఆరుగురు విద్యార్థులకు గాయాలు

ఫిరంగిపురం, న్యూస్‌టుడే: ఆయిల్ ట్యాంకర్ ప్రైవేట్ కళాశాల బస్సును ఢీకొట్టిన ఘటనలో ఆరుగురు విద్యార్థులు గాయపడిన సంఘటన మండలంలోని రేపూడి సమీపంలో శనివారం ఉదయం జరిగింది. ఫిరంగిపురం పోలీసుల కథనం ప్రకారం నరసరావుపేటకు చెందిన శ్రీ చైతన్య జూనియర్ కళాశాల బస్సు ఉదయం ఫిరంగిపురం నుంచి విద్యార్థులను ఎక్కించుకొని వెళుతుండగా, నరసరావుపేట వైపు నుంచి వస్తున్న ఆయిల్ ట్యాంకర్ రేపూడి సమీపంలో కళాశాల బస్సును ఢీకొట్టింది. ఈ ఘటనలో బస్సులో ఉన్న ఆరుగురు విద్యార్థులు గాయపడ్డారు. క్షతగాత్రులను 108లో చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఫిరంగిపురం ఎస్.ఐ ఆనందరావు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం వివరాలు తెలుసుకున్నారు.

సర్వజనాసుపత్రిలో చికిత్స



చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

గుంటూరువారితోట, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థినులకు మెరుగైన చికిత్సకై గుంటూరు తీసుకువచ్చారు. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న వేమూరిపాడుకి చెందిన ఆల శిరీష, ఇసుక లక్ష్మీప్రసన్న, కె.పవిత్ర, మేరి జ్యోత్స్న, స్మైలీ, ఫిరంగిపురానికి చెందిన షామిశెట్టి తేజస్వినిలు గాయపడ్డారు. వీరికి సర్వజనాసుపత్రి అత్యవసర సేవల చికిత్స విభాగంలో చికిత్స అందించారు. అనంతరం అక్కడ నుంచి మెరుగైన చికిత్స కోసం కొత్తపేట గౌరిశంకర్ థియేటర్ రోడ్డులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వీరిందరి ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని వైద్యులు తెలిపారు.

నటిపై అసభ్యంగా ప్రవర్తించిన దర్శకుడు, హీరోకు రిమాండ్

విజయవాడ న్యాయవిభాగం, న్యూస్‌టుడే: వర్ధమాన నటితో అసభ్యంగా ప్రవర్తించిన దర్శకుడు, హీరోకు రిమాండ్ విధిస్తూ నాలుగో అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ న్యాయస్థానం న్యాయమూర్తి శనివారం ఆదేశాలు జారీ చేశారు. సినిమా చిత్రీకరణలో భాగంగా భీమవరం వెళ్లి కారులో తిరిగివస్తుండగా నటి, దర్శకుడు చలపతి, కథానాయకుడు సృజన్‌లు విజయవాడ నిడమానూరు సమీపంలో నటిపై అసభ్యంగా ప్రవర్తించారు. ఈ క్రమంలో కారును వేగంగా నడపడంతో ముందు వెళుతున్న లారీని ఢీ కొన్నారు. అసభ్యంగా ప్రవర్తించిన విషయం ఎవ్వరికి చెప్పవద్దంటూ నచ్చజెప్పేందుకు ప్రయత్నించారు. అనంతరం నటి అక్కడి అక్కడి నుంచి తప్పించుకుని శుక్రవారం పటమట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈమేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్శకుడు చలపతి, కథానాయకుడు సృజన్‌లకు అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. వీరికి 14 రోజుల రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేయడంతో వీరిని జిల్లా జైలుకు తరలించారు.

భర్త పుట్టిన రోజున భార్య అనుమానాస్పద మృతి



జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: భర్త పుట్టిన రోజును బాగా చేయాలనుకుంది.. కేక్ తెచ్చింది.. కానీ.. భర్త వద్దనడంతో ఇద్దరి మధ్య చిన్న గొడవ జరిగింది. అలిగిన భర్త తన భార్య కోపాన్ని తగ్గించేందుకు బయటకు వెళ్లాడు. పిల్లలు బయట ఆమె చెల్లెలితో ఆడుకుంటున్నారు. మనసు నొచ్చుకున్న ఆమె కాసేపటికే ఇంట్లో ఫ్యాన్‌కు వేలాడుతూ ప్రాణాలు విడిచింది. జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం. . హనుమాన్ జంక్షన్ ప్రాంతానికి చెందిన స్నేహలక్ష్మి(30)కి పిడుగురాళ్లకు చెందిన జి.శ్రీనివాసరావుతో వివాహమైంది. వారికి మోహన(4), అనన్య(1) పిల్లలున్నారు. శ్రీకృష్ణానగర్‌లో నివాసం ఉంటున్నారు. స్నేహలక్ష్మి క్యాపిటల్ ఐక్యూ అనే సంస్థలో ఆర్థిక విశ్లేషకురాలి(ఫైనాన్షియల్ ఎనలిస్ట్)గా పని చేస్తున్నారు. శ్రీనివాసరావు వే2హెల్త్ అనే సంస్థలో పనిచేస్తున్నారు. వీరిద్దరి మధ్య అప్పుడప్పుడు చిన్నచిన్న విషయాలకు గొడవ జరుగుతుండేది. స్నేహలక్ష్మి సోదరి నాగలక్ష్మి కూడా ఉద్యోగాన్వేషణకు వచ్చి వీరితోనే ఉంటోంది. శుక్రవారం శ్రీనివాసరావు జన్మదినం కావడంతో వేడుకలను చేయడానికి స్నేహలక్ష్మి సిద్ధమైంది. ఇందుకు ఆయన నిరాకరించారు. ఈ నేపథ్యంలోనే ఇద్దరి మధ్య గొడవ జరిగింది. శ్రీనివాసరావు గొడవను పెద్దది చేయకుండా ఉండేందుకు ఇంట్లో నుంచి బయటకు వెళ్లాడు. ఇద్దరు పిల్లలు ఇంటి ముందు నాగలక్ష్మితో ఆడుకుంటున్నారు. అప్పటికే కోపంలో ఉన్న స్నేహలక్ష్మి ఇంట్లోకి వెళ్లి తలుపులు వేసుకొంది. కాసేపటి తరువాత చూసేసరికి ఆమె ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది. నాగలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పచ్చళ్ల కంపెనీలో విజిలెన్స్ అధికారుల తనిఖీలు



రికార్డులు తనిఖీ చేస్తున్న విజిలెన్స్ ఏఎస్పీ శోభామంజరి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : కల్తీ పచ్చళ్ల కంపెనీపై విజిలెన్స్ అధికారుల తనిఖీలు శనివారం కొనసాగించారు. గుంటూరు సమీపంలోని ఆటోనగర్‌లో కేదార్ ప్రొడక్ట్స్ పేరుతో పచ్చళ్లు తయారు చేస్తున్న కంపెనీపై శుక్రవారం రాత్రి విజిలెన్స్ ఏఎస్పీ శోభామంజరి నేతృత్వంలో అధికారులు దాడులు చేసి, భారీగా పట్టుకున్న సంగతి తెలిసిందే. శనివారం ఉదయం ఆ బృందంతో పచ్చళ్ల కంపెనీలో తనిఖీలు చేశారు. ఆ కంపెనీ నిర్వహణకు అనుమతులు తీసుకున్నారా..? ఏఏ ప్రాంతాలకు తరలించారు. వీటి తయారీకి నిబంధనలు పాటిస్తున్నారా అని పరిశీలించారు. ఆహారా భద్రత నిబంధనలు పాటిస్తూ పచ్చళ్లు తయారు చేస్తే వందల డ్రమ్ముల్లోని టన్నుల కొద్ది పచ్చళ్లు కుళ్లిపోవడం, బూజుపట్టి ఉండటంపై ఆరా తీశారు. గతంలో తయారు చేసిన పచ్చళ్లను ఇలాగే కుళ్లిపోయిన తర్వాత, బూజుపట్టిన వాటినే తిరిగి కొత్తవాటిగా తయారు చేసి పొట్లాల్లో నింపి విక్రయిస్తున్నారా..? ఇప్పటి వరకు ఎన్ని ఆ విధంగా తయారు చేసి ఉంటారు, వాటిని ఏఏ ప్రాంతాలకు తరలించారనే..? అంశాలపై లోతుగా విచారణ చేస్తున్నారు. పచ్చళ్ల తయారీకి సంబంధించిన కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు ఎక్కడెక్కడ కొనుగోలు చేస్తున్నారు. వాటిలో వాడే కారం, ఉప్పు, ఇతర దినుసులు ఎక్కడెక్కడ కొనుగోలు చేస్తున్నారు..? వాటిని ఆహార నియమాల ప్రకారం తయారు చేసి కలుపుతున్నారా లేదా అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. కంపెనీ నిర్వాహకులు తాము వేరే వ్యక్తి వద్ద నుంచి పచ్చళ్ల తయారీ కంపెనీని కొనుగోలు చేశామని, అన్ని అనుమతులు ఉన్నాయని చెప్పారు. కొనుగోలు చేసిన కంపెనీలో పచ్చళ్లు తయారు చేసే క్రమంలో కొద్దిపాటి పదార్థాలు కుళ్లిపోయాయని, కొద్ది రోజులుగా కంపెనీని తెరవకపోవడంతో అవి బూజుపట్టినట్లు సమాధానం చెప్పే ప్రయత్నం చేశారు. వారు చెప్పిన సమాధానానికి విజిలెన్స్ అధికారులు సంతృప్తి చెందలేదు. సుమారు 200 డ్రమ్ముల్లో టన్నుల కొద్దీ పచ్చళ్లు కుళ్లిపోయినా వాటిని అక్కడే ఎందుకు నిల్వచేశారు..? వాటిని పారేయకుండా ఎందుకు ఉంచాల్సి వచ్చిందని ప్రశ్నించారు. వాటిపై కొత్తకారం చల్లి, ఉప్పుతో ఎందుకు భద్రపరచారని నిలదీశారు. గత యేడాది కాలంగా కంపెనీ అక్కడ కార్యకలాపాలు సాగిస్తుండటంతో అప్పటి నుంచి పచ్చళ్ల తయారీకి సంబంధించిన పదార్థాలు, కారం, ఉప్పుతోసహా ఇతర సామాగ్రిని ఎక్కడెక్కడ కొనుగోలు చేశారు. వాటి వివరాలను రికార్డుల్లో ఎంత వరకు నమోదు చేశారనేది తనిఖీ చేశారు. ప్రజల ఆరోగ్యాలకు హాని కలిగించే పరిస్థితి ఉండటంతో సదరు కంపెనీపై కఠిన చర్యలు తీసుకోవాలని యోచిస్తున్నారు. ఆహార భద్రతా విభాగ ల్యాబ్‌కు పంపిన పచ్చళ్ల నమూనాల పరిశీలనలో నివేదికలు వచ్చిన తర్వాత అతనిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని భావిస్తున్నట్లు తెలిసింది.

బ్రాయిలర్ ధరలు

(కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 88, రిటైల్ ధర - 103, చికెన్ విత్ స్కిన్ -144, చికెన్ స్కిన్‌లెస్ - 170

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం ధర - 95, 103, 114 చికెన్ విత్ స్కిన్- 184, చికెన్ స్కిన్‌లెస్- 194

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.59 పై॥. నెక్ విజయవాడ ఆఫీస్ Ph: 0866 - 6582559.

బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడిగా శ్రీకృష్ణకుమార్



గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ రాష్ట్ర సభ్యుడిగా గుడ్లవల్లేరుకు చెందిన వల్లభనేని శ్రీకృష్ణకుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన తెదేపా జిల్లా అధ్యక్షులుగా, జిల్లా గ్రంథాలయసంస్థ అధ్యక్షులుగా పని చేసిన వల్లభనేని బాబూరావు కుమారుడు. హైదరాబాద్, విజయవాడల్లో అభయ కేర్ ఫౌండేషన్ పేరుతో దివ్యాంగులైన చిన్నారులకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆయన ఈ పదవిలో మూడేళ్ల పాటు బాధ్యతలు నిర్వహించనున్నారు.

విమానాశ్రయంలో క్యాంటీన్ ప్రారంభం

గన్నవరం(హనుమాన్‌జంక్షన్), న్యూస్‌టుడే : గన్నవరం విమానాశ్రయంలో నూతనంగా ఏర్పాటు చేసిన క్యాంటీన్‌ను శనివారం ఆరోగ్యశాఖా మంత్రి డా.కామినేని శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో ఇప్పటి వరకూ 70లక్షల మందికి ఎమ్మార్ టీకాలు ఉచితంగా వేసినట్లు తెలిపారు. ఇప్పటికి పాఠశాలలు, అంగన్‌వాడీల పరిధిలోని పిల్లలకు టీకాలు వేయడం పూర్తయ్యిందని చెప్పారు. మురికివాడలు, సంచార జాతుల పిల్లలకు వేస్తామన్నారు. కర్నూలులో క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి రూ.70కోట్లు విడుదలయ్యాయని తెలిపారు.



క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి కామినేని

నున్న.. సౌకర్యాలు మిన్న

వేగంగా అభివృద్ధి చెందుతున్న నున్న స్థిరాస్తి వ్యాపారం

నవ్యాంధ్ర పాలనాకేంద్రమైన విజయవాడ అభివృద్ధి పథంలో శరవేగంగా దూసుకుపోతోంది. మరిన్ని కొత్త సౌకర్యాలతో నగరవాసికి కొత్త ఉత్సాహం నింపుతోంది. రహదారుల విస్తరణ, కొత్త రహదారుల అభివృద్ధి, శరవేగంగా కొనసాగుతున్న పైవంతెనల నిర్మాణం, గన్నవరం విమానశ్రాయం అంతర్జాతీయ హోదాతో విజయవాడ రూపురేఖలు మారిపోతున్నాయి. కేంద్ర ప్రభుత్వ సంస్థలు, పేరొందిన విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల రాకతో నున్న ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఆ ప్రాంత అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ప్రముఖ స్థిరాస్తి వ్యాపార సంస్థలు తమ వెంచర్లను నున్న ప్రాంతంలో వేస్తూ అందరినీ ఆకట్టుకుంటున్నాయి. అన్ని వర్గాల ప్రజలకు సొంతింటి కలను తీరుస్తున్నాయి.

విజయవాడలో ప్రధానమైన ప్రాంతాల్లో నున్న ఒకటి. విజయవాడ నుంచి నూజివీడు వెళ్లే మార్గంలో ఉన్న ఈ ప్రాంతం అతి వేగంగా అభివృద్ధి చెందుతోంది. గతంలో నగర శివారుగా ఉండే ఈ ప్రాంతం.. ప్రస్తుతం నగరంలో ఓ భాగమైపోయింది. అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందుతోంది. నున్న ప్రాంతం గుణదల ఇన్నర్ రింగ్ రోడ్డు, అవుటర్ రింగు రోడ్లకు చేరువలో ఉంది. రహదారులు, భవనాల శాఖ ఆధ్వర్యంలో విజయవాడ-విస్సన్నపేట రోడ్డు 12 కి.మీ. మేర విస్తరించనున్నారు. నవ్యాంధ్ర రాజధానిగా ఏర్పడిన తరువాత విద్య, ఉద్యోగం, వ్యాపారం నిమిత్తం విజయవాడకు వస్తున్న ప్రజలు స్థిరనివాసం ఏర్పరచుకునేందుకు నున్న ప్రాంతం వైపు మొగ్గు చూపిస్తున్నారు. దీంతో స్థిరాస్తి వ్యాపారులు ఇక్కడ తమ వెంచర్లను ఏర్పాటు చేస్తున్నారు. డబుల్ బెడ్‌రూమ్, త్రిబుల్ బెడ్ రూమ్ అపార్టుమెంట్లను, గేటెడ్ కమ్యూనిటీలను నిర్మిస్తున్నారు. విజయవాడ పండిట్ నెహ్రూ బస్‌స్టాండ్ నున్నకు అతి చేరువలో ఉంది.

రైల్వేస్టేషన్‌కు దగ్గరలో.. విజయవాడ రైల్వే స్టేషన్‌కు పదకొండు కిలోమీటర్ల దూరంలో నున్న ఉంది. దూరప్రాంతాలకు వెళ్లే వారు, రైలు ప్రయాణాలు చేసేవారు నున్న నుంచి అరగంటలో రైల్వే స్టేషన్‌కు చేరుకోవచ్చు. రోడ్డు రవాణా సదుపాయం మెరుగ్గా ఉండడంతో ప్రజలు నున్న ప్రాంతంలో నివాసాలు ఏర్పర్చుకునేందుకు ఆసక్తి కనబరిస్తున్నారు.

అందుబాటులో విద్యాసంస్థలు.. శ్రీచైతన్య టెక్నో స్కూలు, జయవాడ రవీంద్ర భారతి మరియు రేడియంట్ హైస్కూలు మొదలగు కార్పొరేట్ విద్యా సంస్థలు నున్నలో అందుబాటులో ఉన్నాయి.

గొల్లపూడి, రామవరప్పాడుకు దగ్గరలో.. రామవరప్పాడు నుంచి పది కిలోమీటర్లు, గొల్లపూడి నుంచి పదిహేను కిలోమీటర్ల దూరంలో నున్న ప్రాంతం అభివృద్ధి చెందుతోంది. రామవరప్పాడు, గొల్లపూడి వెళ్లాలంటే అరగంట సమయంలో చేరుకోవచ్చు. అటు హైదరాబాద్‌కు వెళ్లాలన్నా, ఇటు వైజాగ్‌కు వెళ్లాలన్నా ఈ మార్గంలో వెళ్లిపోవచ్చు.

సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాస్టిక్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఏర్పాటు.. కేంద్ర ప్రభుత్వ సంస్థ సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాస్టిక్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీని నున్న సమీపంలోని సూరంపల్లిలో ఏర్పాటు చేస్తున్నారు.

చేరువలో సాంకేతిక విద్యను అందించే కళాశాలలు.. విద్యార్థులు ఇంటర్మీడియెట్ పూర్తయిన తరువాత ఇంజినీరింగ్ విద్యను అభ్యసించేందుకు ఎక్కడికో వెళ్లాల్సిన అవసరం లేదు. నున్న సమీపంలో అనేక ఇంజినీరింగ్ కళాశాలలు ఉన్నాయి.

కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు రానున్నాయి.. నున్న సమీపంలోని కొండపావులూరులో కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి తొమ్మిది శాఖల కార్యాలయాలు ఏర్పాటు కానున్నాయి. ఈ నేపథ్యంలో నున్న ప్రాంతంలో స్థిరాస్తి వ్యాపారం ఊపందుకుంది. డబుల్, ట్రిపుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ల నిర్మాణం జోరందుకుంది. అన్ని రకాల సదుపాయాలతో నిర్మాణాలు చేస్తున్నారు. గేటెడ్ కమ్యూనిటీ అపార్టుమెంట్లు కూడా అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పటికే అనేక మంది ముందస్తు బుకింగ్‌లు చేసుకున్నట్లు స్థిరాస్తి వ్యాపారులు చెబుతున్నారు.

గన్నవరం

రెండు గ్రామాల్లో సభలు

ఉంగుటూరు, న్యూస్‌టుడే : మీ ఇంటికి మీ భూమి కార్యక్రమంలో భాగంగా శనివారం రెండు గ్రామాల్లో రెవెన్యూ సభలు నిర్వహించినట్లు డిప్యూటీ తహసీల్దార్ హరికృష్ణ తెలిపారు. ఉదయం వేంపాడు సభలో ఆధార్ సవరణ కోసం 2, అడగంల్ 3, ఆధార్ నమోదుకు 2 దఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. మధ్యాహ్నం చాగంటిపాడులో నిర్వహించిన సభలో ఆధార్ సవరణకు 5, అడంగల్ 10, ఆదార్ నమోదుకు ఒక దరఖాస్తు వచ్చినట్లు వివరించారు.

బస్సు ఢీ కొని వ్యక్తి మృతి

ఆటోనగర్, ప్రసాదంపాడు, న్యూస్‌టుడే: ప్రసాదంపాడులో జాతీయ రహదారిపై రోడ్డు దాటుతున్న వ్యక్తిని బస్సు ఢీకొనడంతో మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుంటూరు నగరానికి చెందిన చిట్టిబాబు (35) విజయవాడ గాంధీనగర్‌లోని ఒక ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేస్తున్నాడు. ప్రెస్‌లో ముద్రించిన శుభలేఖలను డెలివరీ చేసేందుకు శనివారం ప్రసాదంపాడు వెళ్లాడు. రోడ్డు దాటుతుండగా కాకినాడ నుంచి కడప వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీ కొంది. దీంతో అతను అక్కడిక్కడే మృతి చెందాడు. పటమట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ముఖ్యమంత్రి వర్యా.. మొర ఆలకించరూ!

హనుమాన్‌జంక్షన్ గ్రామీణం, న్యూస్‌టుడే

- ప్రక్షాళన ఇక్కడ్నుంచే మొదలు పెట్టండి
- ధరల మోత భరించలేకున్నాం
- హనుమాన్‌జంక్షన్ రైతుబజారుని పునరుద్ధరించండి
- సీఎం స్పందించాలని వేడుకుంటున్న ప్రజలు

ప్రభుత్వ, పార్టీ పనితీరు పట్ల మెజార్టీ ప్రజానీకం సంతృప్తిగా ఉండాలి. కనీసం 85 శాతం మంది మనవైపే ఉండాలి.

- తెదేపా పార్టీ సమావేశాల సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే నాయకులకు చేసే ఉద్బోధ ఇది.

18 సంవత్సరాల క్రితం నేను పెట్టిన రైతు బజార్లే ఇప్పటికీ నడుస్తున్నాయి. వీటి సంఖ్య పెరగడంతో పాటు, నిర్వహణలోనూ మార్పులు రావాలి. వినియోగదారులకు, రైతులకు ప్రయోజనం కల్పించేలా ఉండాలి.

- ఆహార భద్రత అమలు సమీక్షా సమావేశం సందర్భంగా శుక్రవారం ముఖ్యమంత్రి చేసిన సూచనలివి.

ముఖ్యమంత్రి చేసిన పై రెండు సూచనల్ని హనుమాన్‌జంక్షన్ రైతుబజారుకు అన్వయిస్తే, చంద్రబాబు ఆశయాలు, ఆకాంక్షలకు విరుద్ధంగా కన్పిస్తోంది. 15 సంవత్సరాలు నిర్విఘ్నంగా కొనసాగి, అధికారుల అనాలోచిత చర్యల వల్ల మూడున్నరేళ్ల క్రితం మూతపడిన హనుమాన్‌జంక్షన్ రైతుబజారు వ్యవహారం గన్నవరం నియోజకవర్గంలోని ప్రధాన సమస్యల్లో ఒకటిగా మారింది. ఇటు అధికార పార్టీ గానీ, అటు ప్రతిపక్ష పార్టీ గానీ ఈ విషయంలో ప్రేక్షకపాత్రకే పరిమితమవుతున్నాయి. దీనికి పరిష్కారం లేకుండా పోయి, జనం నిత్యం ధరల దోపిడీకు గురుకావాల్సి వస్తోంది.



హనుమాన్‌జంక్షన్ రైతుబజారు

సంతృప్తి ఎలా

బాపులపాడు మండల జనాభా దాదాపు 85 వేలు. పక్కనే ఉన్న పెదపాడు, నూజివీడు మండలాల్లోని కొన్ని గ్రామాలు చెంతనే ఉన్నాయి. అవలీలగా ఆయా గ్రామాల జనాభా 20 వేల పై చిలుకుగానే ఉంటుంది. అంటే లక్ష మంది జనం. ఈ మొత్తానికి హనుమాన్‌జంక్షన్ రైతుబజారే కేంద్రం. ఎటు చూసినా మరో 25 కి.మీ దూరంలోపు ఇంకో రైతుబజారు లేదు. హనుమాన్ జంక్షన్ రైతుబజారు మూతపడటంతో ఈ లక్షమంది అధిక ధరలకు కూరగాయలు కొనుగోలు చేయాల్సి వస్తోంది. అలాంటప్పుడు 85 శాతం సంతృప్తి ఎలా సాధ్యమవుతుందనేది పాలకులు ఆలోచించుకోవాల్సిన విషయం.

ఆనవాలే లేదు

జిల్లా వ్యాప్తంగా 1998 సంవత్సరంలో దశల వారీగా 13 రైతుబజార్లని ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. అందులో హనుమాన్‌జంక్షన్ ఒకటి. 2014 వరకు ఇది లక్ష మంది ప్రజానీకానికి ఎంతగానో ఉపయోగపడింది. ఆ తర్వాత ఊరికి దూరంగా ఏర్పాటు చేయడంతో ఆదరణ లేక వెనువెంటనే మూతపడిపోయింది. అసలు ఉన్న రైతుబజారే అందుబాటులో లేకుండా పోతే నిర్వహణలో మార్పులు చేసేందుకు ఇంకా అవకాశం ఎక్కడుందీ.

ఉదాశీనత వెనక మర్మం ఏమిటో?

ప్రజలకు నిత్యావసరాలు తక్కువ ధరలకే లభించేలా చూడాల్సిన బాధ్యత మార్కెటింగ్, రెవెన్యూ, పౌరసరఫరాల శాఖలది. రైతుబజార్ల విషయానికొస్తే జిల్లా స్థాయిలో జేసీ, మార్కెటింగ్ ఏడీలు పర్యవేక్షణాధికారులుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. మూడేళ్లుగా హనుమాన్‌జంక్షన్ రైతుబజారు మూతపడి, ప్రజానీకం బహిరంగంగా నిలువు దోపిడీకి గురవుతున్నా వీరెవరూ ఇదేమిటని తొంగిచూడకపోవడం తీవ్ర స్థాయిలో విమర్శలకు దారితీస్తోంది. అమరావతి పరిధిలోనే పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే, మిగతా ప్రాంతాల్లో ఆదర్శవంతమైన నిర్వహణ ఎలా సాధ్యమవుతందనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. సాక్షాత్తూ ముఖ్యమంత్రి కల్పించుకుంటే తప్ప దీనికి సరైన పరిష్కారం లభించదనే భావన ప్రజల్లో వ్యక్తమవుతోంది.

తాజా ధరా'ఘాతం':

గత కొన్ని నెలలుగా టమాటా ధర కొండెక్కి కూర్చుంది. ఒక దశలో కిలో రూ.80 వరకు వెళ్లింది. ప్రస్తుతం విజయవాడ రైతుబజారులో కిలో రూ.38గా ఉంది. కానీ హనుమాన్‌జంక్షన్‌లో రూ.60 పెడితే గానీ టమాటా దొరకడంలేదు.

★ ఈ నెల్లో ఉల్లి ధర అమాంతంగా పెరిగిపోయింది. కిలో రూ.10 నుంచి రూ.15 లోపుగా ఉన్న ధర ఒకేసారి రూ.30కు పైగా ఎగబాకింది. ఈ తరుణంలో ప్రభుత్వం చొరవ తీసుకుని రైతుబజార్లకు ఉల్లి సరఫరాను పెంచింది. ప్రస్తుతం అన్ని రైతుబజార్లలో రూ.21కే కిలో ఉల్లిపాయలు లభిస్తున్నాయి. కానీ హనుమాన్‌జంక్షన్‌లో మాత్రం రూ.35 వెచ్చించి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి.



మద్యం అక్రమ అమ్మకాలను ప్రోత్సహించ వద్దు



ప్రదర్శనలో ఎక్సైజ్ శాఖ పోలీసులు

బుద్దవరం, దావాజీగూడెం, తేలప్రోలు (హనుమాన్‌జంక్షన్), న్యూస్‌టుడే : గ్రామాల్లో అక్రమ మద్యం అమ్మకాలను ప్రోత్సహించవద్దని గన్నవరం ఎక్సైజ్ శాఖ సీఐ పాండురంగారావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బెల్టు దుకాణాలను, అక్రమ మద్యం అమ్మకాలను ప్రోత్సహించవద్దంటూ బుద్దవరం, దావాజీగూడెం, బండారుగూడెం, తేలప్రోలు గ్రామాల్లో శనివారం ప్రచార ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అక్రమ మద్యం అమ్మకాలను ప్రోత్సహించడం వల్ల కల్తీ, గ్రామాల్లో అసాంఘిక చర్యలు, నేరాలు పెరుగుతాయని ఆయన వివరించారు. తమ పరిధిలోని 66 గ్రామాల్లో బెల్టు దుకాణాలను, అక్రమ మద్యం అమ్మకాలను నిరోధించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు. శాఖ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

బాలిక అదృశ్యంపై కేసు నమోదు

వీరవల్లి(హనుమాన్‌జంక్షన్ (గ్రామీణం), న్యూస్‌టుడే : బాపులపాడు మండలం వీరవల్లికు చెందిన ఓ బాలిక అదృశ్యమైన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన ఓ బాలిక ఈ నెల 18వ తేదీన ఇంట్లో ఒంటరిగా ఉంది. తల్లి ఉద్యోగానికి వెళ్లింది. ఈ సమయంలో మట్టా జోజిబాబు సదరు బాలికను బలవంతంగా ద్విచక్ర వాహనంపై ఎక్కించుకుని వెళ్లినట్లు బాధితురాలి తల్లి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఏఎస్సై ఆంజనేయులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

భర్త వేధింపులపై..

మల్లవల్లి(హనుమాన్‌జంక్షన్ (గ్రామీణం) : బాపులపాడు మండలం మల్లవల్లి గ్రామానికి చెందిన నీలపు శైలజ.. తన భర్త సాంబశివరావు వేధిస్తున్నాడని పోలీసులకు ఫిర్యాదు చేసింది. 17 సంవత్సరాల క్రితం తనకు వివాహమైందని, ముగ్గురు పిల్లలని, ఇటీవల కాలంలో భర్త తరచూ వేధింపులకు పాల్పడుతున్నాడని వాపోయింది. మరో వివాహం చేసుకున్నాడని ఫిర్యాదులో పేర్కొంది. విచారించి తగు చర్యలు తీసుకోవాలని వేడుకుంటోంది. ఆమె ఫిర్యాదు మేరకు ఏఎస్సై సుందరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శాసనసభపై అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ బాలస్వామి

గన్నవరం(హనుమాన్‌జంక్షన్), న్యూస్‌టుడే : ప్రజాస్వామ్య ప్రభుత్వాల మనుగడకు కీలకమైన శాసన, పార్లమెంట్ సభల నిర్మాణంపై విద్యార్థులు పాఠశాలస్థాయి నుంచే అవగాహన పెంచుకోవాలని గన్నవరం సెయింట్ జాన్స్ పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ బాలస్వామి అన్నారు. శనివారం పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులు నిర్వహించిన 'నమూనా పార్లమెంటు'ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. శాసన నిర్మాణ విధానం అర్థమయ్యేందుకు నమూనా పార్లమెంటు బాగా ఉపయోగపడుతుందని చెప్పారు. విద్యార్థులే సభాపతిగా, అధికార, ప్రతిపక్ష పార్టీ సభ్యులుగా, మంత్రులుగా వ్యహరించారు. కార్యక్రమాన్ని వైస్ ప్రిన్సిపాల్ బ్రదర్ జేసురాజు, బ్రదర్ జిమ్మికురియన్, ఉపాధ్యాయులు సమన్వయం చేశారు.

దివ్యాంగ విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ



దుప్పట్లు అందుకున్న దివ్యాంగ విద్యార్థులతో లయన్స్ సభ్యులు

హనుమాన్ జంక్షన్, న్యూస్‌టుడే : వర్షాకాలం, శీతాకాలాల్లో చలి నుంచి రక్షణ పొందేందేకు వీలుగా లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్‌జంక్షన్ సభ్యులు దివ్యాంగ విద్యార్థులకు దుప్పట్లు అందజేశారు. శనివారం జంక్షన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు వల్లభనేని త్రివేదిగారి ఆర్థిక సహకారంతో రూ. 25,000 విలువైన దుప్పట్లను ఆశాజ్యోతి దివ్యాంగ పాఠశాలకు చెందిన 60మంది విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో క్లబ్ జిల్లా కార్యవర్గ సభ్యులు అక్కినేని శ్రీనివాస ఫణీంద్ర, క్లబ్ అధ్యక్షులు మూల్పూరి సురేంద్ర, కార్యదర్శి మాలిన కృష్ణ, కలపాల రంగారావు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సౌలభ్యం కోసమే సభలు



అర్జీలు దాఖలు చేసేందుకు వచ్చిన రైతులు

అంపాపురం(హనుమాన్‌జంక్షన్ (గ్రామీణం), న్యూస్‌టుడే : పట్టాదారు పాసు పుస్తకాలు, వన్‌బీ, అడంగల్‌లో వాస్తవ అనుభవదార్లే నమోదయ్యేలా చూడటం కోసమే ప్రభుత్వం మీ ఇంటికి-మీ భూమి కార్యక్రమం చేపట్టిందని, సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ గోపాలకృష్ణ సూచించారు. శనివారం అంపాపురంలో గ్రామసభ నిర్వహించారు. స్థానిక మండపం ఆవరణలో నిర్వహించిన సభకు పలువురు రైతులు హాజరై అర్జీలు సమర్పించారు. సర్పంచులు కాకాని సంజయ్, కడగల శ్రీనివాసరావు, తెదేపా మండల ఉపాధ్యక్షుడు అల్లంశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గన్నవరం



గన్నవరంలో : శ్రీవెంకటేశ్వర : **నేనే రాజు నేనే మంత్రి** , శాంతి : **జయ జానకి నాయక**, **జంక్షన్‌లో:** కె.ఎస్.టాకీసు : **జయ జానకి నాయక**, కృష్ణా : **నేనే రాజు నేనే మంత్రి**

పంచాయతీ భవనం సమకూరేనా?

✦ పాత భవనం కూల్చి రెండేళ్లు

✦ ఇబ్బందుల్లో సిబ్బంది, గ్రామస్థులు

మానికొండ(ఉంగుటూరు), న్యూస్‌టుడే : మండలంలో మానికొండ పంచాయతీ భవనం కూల్చివేసి రెండేళ్లవుతోంది. ఇంత వరకు కొత్త భవనం నిర్మించలేదు. దీంతో ప్రజలు, ఆటు సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. మానికొండ గ్రామంలో సుమారు ఏడు దశాబ్దాల క్రితం నిర్మించిన పంచాయతీ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరింది. శ్లాబ్ నుంచి పెచ్చులు ఊడి సిబ్బందిపై పడటంతే పలుమార్లు గాయాలు పాలయ్యారు. దీంతో ప్రమాదకరంగా మారింది. సమస్యను సంబంధిత శాఖ అధికారులకు చెప్పగా.. రెండేళ్ల క్రితం రూ.15 లక్షలు వచ్చాయంటూ పాత భవనం కూల్చివేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ నిధులు రాక భవన నిర్మాణ పనులు చేపట్టలేదు. పంచాయతీ కార్యకలాపాలు పక్కనే ఉన్న పీఏసీఎస్ కార్యాలయం పై అంతస్తులో నిర్వహిస్తున్నారు. కార్యాలయానికి వివిధ పనుల కోసం వెళ్లాలంటే వృద్ధులు మెట్లు ఎక్కలేక అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరిపడా గదులు లేకపోవడతో సమావేశాలు నిర్వహించడం లేదు. మండలంలో మేజర్ పంచాయతీల్లో మానికొండ ఒకటి. దీనికే భవనం లేకపోవటంపై గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భవన నిర్మాణం చేపట్టాలని ప్రజలు, సిబ్బంది కోరుతున్నారు.



ప్రస్తుతం ఈ అంతస్తులోనే కార్యకలపాల నిర్వహణ



పంచాయతీ కార్యాలయం నిర్మించాల్సిన స్థలం

వారం రోజుల్లో పనులు మొదలు పెడతాం

కొత్త భవనం కోసం పాత పంచాయతీ భవనం కూల్చివేసి సుమారు రెండేళ్లయిన మాట వాస్తవమే. నిధుల మంజూరులో జాప్యం కావటం వల్ల నిర్మాణం చేపట్టలేదు. ప్రజలు, సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. పెద్ద వయసు ఉన్న నేనే ప్రస్తుత పంచాయతీ భవనం మెట్లు ఎక్కలేకపోతున్నా. ఈ విషయం అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకు వెళ్లా. నిధులు మంజూరు చేశారు. వారం రోజుల్లో పనులు మొదలు పెడతాం.

- కృష్ణబాబు, సర్పంచి, మానికొండ

సంక్షేమ రుణాలకు 279 దరఖాస్తులు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే : ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ సంక్షేమ కార్పొరేషన్ల ద్వారా మంజూరు చేసే స్వయం ఉపాధి రుణాలకు బాపులపాడు మండలం నుంచి 279 దరఖాస్తులు వచ్చాయని ఈవో లక్ష్మి తెలిపారు. కాపు కార్పొరేషనుకు 84, ఎస్సీ 65, బీసీ 98, మైనార్టీ 27, ఎస్టీ కార్పొరేషనుకు 5 దరఖాస్తులు వచ్చాయని ఆమె వివరించారు. వీరిలో లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని ఆమె తెలిపారు.

దాతల సాయంతో సామాజిక భవనం



భవనాన్ని ప్రారంభిస్తున్న దాతలు

కోడూరుపాడు(హనుమాన్‌జంక్షన్ గ్రామీణం), న్యూస్‌టుడే : కోడూరుపాడులో దాతల తోడ్పాటుతో సామాజిక భవనం అందుబాటులోకి వచ్చింది. స్థానిక ఆర్సీఎం చర్చి సమీపంలో రూ.15 లక్షల వ్యయంతో దీనిని నిర్మించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పేరుతో నిర్మించిన భవనంలో.,. గ్రామస్తులెవరైనా నిర్వహణ ఖర్చులు మాత్రమే చెల్లించి శుభకార్యాలు నిర్వహించుకోవచ్చునని సర్పంచి వేమూరి అగస్తీయమ్మ తెలిపారు. శుక్రవారం రాత్రి లాంఛనంగా భవనాన్ని ప్రారంభించారు. స్థానిక ఎన్జీ ఎరువుల కర్మాగార యాజమాన్యం రూ.అయిదు లక్షలు విరాళంగా అందజేసినట్లు సర్పంచి చెప్పారు. కర్మాగారం నిర్వాహకుల్లో ఒకరైన కాకరాల రాజేంద్రప్రసాద్, మతగురువు విజయరాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. యూటీఎఫ్ గౌరవాధ్యక్షుడు వేమూరి చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

దంత సంరక్షణపై అవగాహన



దంత పరీక్షలు చేస్తున్న కళాశాల విద్యార్థినులు

గన్నవరం(హనుమాన్‌జంక్షన్), న్యూస్‌టుడే : దంతాల సంరక్షణపై అవగాహన పెంచుకోవాలని దంతవైద్య నిపుణులు డా.భార్గవ్ అన్నారు. పిన్నమనేని సిద్ధార్థ దంత వైద్య కళాశాల తరపున గన్నవరం వీకేఆర్ కళాశాలలో శనివారం ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. కళాశాల ఏడీ రాజేశ్వరి మాట్లాడుతూ.. మంచి ఆహార అలవాట్లు చేసుకోవడం వల్ల దంత సమస్యలను చాలా వరకూ నివారించవచ్చని చెప్పారు. కళాశాల సామాజిక వైద్యవిభాగం విద్యార్థి బృందం శిబిరాన్ని నిర్వహించారు.

కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులు అమలు చేయాలి

గన్నవరం(హనుమాన్‌జంక్షన్), న్యూస్‌టుడే : గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు కమలేష్ చంద్ర కమిటీ సిఫారసులు అమలు చేయాలని ఆ శాఖ ఉద్యోగులు రాష్ట్ర మంత్రి కామినేని శ్రీనివాస్‌ను కలసి విజ్ఞప్తి చేశారు. ఓ ప్రైవేటు కార్యక్రమం కోసం గన్నవరం వచ్చిన మంత్రిని గ్రామీణ డాక్‌సేవక్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దోమ రఘుబాబు నాయకత్వంలో సమ్మెలో ఉన్న గ్రామీణ తపాలా ఉద్యోగులు కలిశారు. న్యాయబద్ధమైన తమ కోర్కెలను నిర్లక్ష్యం చేయడం వల్లే సమ్మె చేయక తప్పడం లేదని వివరించారు. అధికారపార్టీ నాయకుడిగా తమ న్యాయబద్ధమైన కోర్కెలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని వారు మంత్రిని కోరారు. వారి సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని మంత్రి హామీ ఇచ్చారు.



మంత్రి కామినేనికి వినతిపత్రం అందిస్తున్న తపాలా ఉద్యోగులు

23, 24 తేదీల్లో ఇంటర్వ్యూలు

గన్నవరం(హనుమాన్‌జంక్షన్), న్యూస్‌టుడే : ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ సంక్షేమ కార్పొరేషన్ల ద్వారా మంజూరు చేసే స్వయం ఉపాధి రుణాలకు లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియ 23, 24వ తేదీల్లో చేపడతామని గన్నవరం ఎంపీడీవో ఇందిరా ప్రియదర్శిని ఓ ప్రకటనలో తెలిపారు. గన్నవరం పట్టణంలోని 14బ్యాంకులకు రుణదరఖాస్తులు చేసుకున్న వారికి 23వ తేదీన, గ్రామాల్లో ఉన్న బ్యాంకులకు దరఖాస్తులు చేసుకున్నవారికి 24వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఆమె తెలిపారు.

మద్యం దుకాణంతో ఇబ్బందులు

గన్నవరం(న్యూస్‌టుడే), న్యూస్‌టుడే : మద్యం దుకాణం వల్ల మహిళలు, విద్యార్థినులకు సమస్యలు తలెత్తుతున్నాయంటూ భాజపా మహిళా మోర్చా నాయకులు నిరసనకు దిగారు. శనివారం గన్నవరం గ్రామం కోనాయి చెరువు సమీపంలో ఏర్పాటు చేసిన మద్యం దుకాణం వద్ద ఆందోళన చేపట్టారు. తాగుబోతులు గుమిగూడి వి.ఎన్.పురం వెళ్లే మహిళలు, విద్యార్థినులకు ఇబ్బందిగా, ప్రమాదకరంగా మారారని పేర్కొన్నారు. జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి కానూరి శేషు మాధవి, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు నువ్వుల పద్మలత తదితరులు కార్యకర్తలతో కలసి నిరసన చేపట్టారు. గన్నవరం ఎస్సై రవికాంత్ దుకాణం వద్దకు వచ్చి చర్చలు జరిపారు. దుకాణం వద్ద పెద్ద దీపాలు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని నిర్వాహకులు ఎస్సైకి హామీ ఇచ్చారు. సోమవారం నాటికి రక్షణ వ్యవస్థ ఏర్పాటు చేసి దారిలో వెళ్లే మహిళలకు సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రక్షణ వ్యవస్థ ఏర్పాటయ్యే వరకూ పోలీసు పహారా ఏర్పాటు చేస్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో మహిళామోర్చా నాయకులు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి లంకా రోహిణి, పట్టణ అధ్యక్షురాలు లక్ష్మీపార్వతి, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న మహిళా మోర్చా నాయకులు

శని త్రయోదశి పూజలు



నవగ్రహ మందిరంలో భక్తుల పూజలు

పెరికీడు(హనుమాన్‌జంక్షన్ గ్రామీణం), న్యూస్‌టుడే : శని త్రయోదశి సందర్భంగా పెరికీడు శ్రీముక్తికాంత ముక్తేశ్వర స్వామి ఆలయంలోని నవగ్రహ మందిరంలో శనివారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు నవగ్రహాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ, నువ్వులతో అభిషేకాలు చేశారు. వర్షం పడుతున్నా భక్తుల రద్దీ తగ్గలేదు. అర్చకులు కుందుర్తి శ్యామ్, మహేష్ పూజాధికాలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ఘనంగా రణఅంకమ్మ వార్షికోత్సవం



రణ అంకమ్మను అర్చిస్తున్న భక్తులు

దావాజీగూడెం(గన్నవరం) : దావాజీగూడెంలోని రణఅంకమ్మ దేవాలయ దశమ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక అలంకరణ పూజలు, అన్నసంతర్పణ చేశారు. మాజీ ఎమ్మెల్యే దాసరిబాలవర్ధనరావు వేడుకలకు హాజరయ్యారు. నాయీ బ్రాహ్మణ సంఘం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.

నేటి నుంచి ప్రత్యేక పూజలు

ఎనికేపాడు (విజయవాడ గ్రామీణం), న్యూస్‌టుడే : ఎనికేపాడు గ్రామం కేవీఆర్ కాలనీలోని సాయిబాబా ఆలయంలో ఆదివారం నుంచి మూడు రోజుల పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆలయ వార్షికోత్సవం పురస్కరించుకుని ఆదివారం భిక్షాటన, ఏకనామ తదితర పూజలు ఉంటాయని చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని వారు కోరారు.

జనరల్ స్టడీస్

భారతదేశ చరిత్ర

భారత జాతీయోద్యమం

1. భారతదేశంలో ఏర్పడిన తొలి రాజకీయ సంస్థ ఏది?
1) అకడెమిక్ అసోసియేషన్
2) బెంగాల్ భూస్వాముల సంఘం
3) బెంగాల్ బ్రిటిష్ ఇండియా సంఘం
4) బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్

2. అకడెమిక్ అసోసియేషన్‌ను స్థాపించింది ఎవరు?
1) హెన్రీ డిరోజియో 2) చార్లెస్ డికెన్స్
3) థియోడర్ డికెన్స్ 4) సురేంద్రనాథ్ బెనర్జీ

3. కింది సంస్థలను, వాటి స్థాపక సంవత్సరాలతో జత చేయండి.
I) బెంగాల్ బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్ A) 1870
II) బొంబాయి అసోసియేషన్ B) 1853
III) మద్రాస్ నేటివ్ అసోసియేషన్ C) 1852
IV) పూనా సార్వజనిక సభ D) 1851
1) I-A, II-B, III-C, IV-D
2) I-B, II-A, III-D, IV-C
3) I-C, II-B, III-D, IV-A
4) I-D, II-C, III-B, IV-A

4. లండన్ ఇండియన్ అసోసియేషన్‌ను స్థాపించింది ఎవరు?
1) సురేంద్రనాథ్ బెనర్జీ 2) దాదాభాయ్ నౌరోజీ
3) ఎం.జి. రనడే 4) విలియం వెడ్డర్‌బర్న్

5. 1876 లో సురేంద్రనాథ్ బెనర్జీ ఎవరితో కలిసి ఇండియన్ అసోసియేషన్‌ను స్థాపించారు?
1) జి.వి. జోషి 2) ఆనందమోహన్ బోస్
3) శిశిర్‌కుమార్ ఘోష్ 4) కె.టి. తెలాంగ్

6. 1884 లో మద్రాస్ మహాజన సభను స్థాపించింది ఎవరు?
1) సుబ్రహ్మణ్య అయ్యర్ 2) సుబ్రహ్మణ్య భారతి
3) వాంఛి అయ్యర్ 4) గాజుల లక్ష్మీనరసు

7. ఆధునిక జాతీయతాభావ పితామహుడిగా ప్రసిద్ధిగాంచిన వ్యక్తి ఎవరు?
1) గాంధీజీ 2) స్వామి దయానంద
3) స్వామి వివేకానంద 4) దాదాభాయ్ నౌరోజీ

8. 'ఇల్బర్ట్ బిల్లు భారతీయులకు నేర్పిన గుణపాఠాన్ని విద్యావంతులైన భారతీయులెవరూ మర్చిపోరు' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) క్రిస్టోదాస్ పాల్ 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) దాదాభాయ్ నౌరోజీ 4) థాంప్సన్ గారట్

9. 1883 లో కలకత్తాలో ఇండియన్ నేషనల్ కాన్ఫరెన్స్ నిర్వహించింది ఎవరు?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) గోపాలకృష్ణ గోఖలే
3) సురేంద్రనాథ్ బెనర్జీ 4) పండిత అయోధ్యనాథ్

10. భారత జాతీయ కాంగ్రెస్‌కు సంబంధించి సరికానిది?
1) రక్షక కవాట సిద్ధాంతాన్ని అమలు చేయడానికి హ్యూమ్ కాంగ్రెస్‌ను స్థాపించారు.
2) కాంగ్రెస్‌ను అల్ప సంఖ్యాక వర్గాల సంస్థగా విలియం వెడ్డర్‌బర్న్ వ్యాఖ్యానించారు.
3) కాంగ్రెస్ అంతాన్ని చూడటమే తన ధ్యేయం అని లార్డ్ కర్జన్ వ్యాఖ్యానించారు.
4) భారత జాతీయ కాంగ్రెస్ తొలి కార్యదర్శిగా ఎ.ఒ. హ్యూమ్ వ్యవహరించారు.

11. తొలి జాతీయ కాంగ్రెస్ సమావేశానికి హాజరైన సభ్యుల సంఖ్య?
1) 76 2) 78 3) 72 4) 79

12. భారత జాతీయ కాంగ్రెస్ చరిత్ర పుస్తక రచయిత?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) డబ్ల్యూ.సి. బెనర్జీ
3) భోగరాజు పట్టాభి సీతారామయ్య
4) విలియం వెడ్డర్‌బర్న్

13. కింది అంశాలను జతపరచండి.
I) జార్జి యూలె A) మద్రాస్
II) బద్రుద్దీన్ త్యాబ్జీ B) అలహాబాద్
III) సరోజినీ నాయుడు C) నాగ్‌పూర్
IV) పి. ఆనందాచార్యులు D) కాన్పూర్
1) I-A, II-B, III-C, IV-D
2) I-B, II-A, III-D, IV-C
3) I-B, II-A, III-C, IV-D
4) I-D, II-B, III-A, IV-C

✪ వందేమాతర ఉద్యమానికి సంబంధించి కిందివాటిలో సరైన అంశం ఏది?
ఎ) ఆంధ్రాలో కాకినాడ బాంబు కేసు సంఘటన జరిగింది.
బి) తమిళనాడులో చిదంబరం పిళ్లై స్వదేశీ స్టీమ్ నావిగేషన్ కంపెనీని స్థాపించారు.
సి) ఆంధ్రాలో బిపిన్ చంద్రపాల్ ఉద్యమాన్ని ప్రచారం చేశారు.
డి) పి.సి. రే బెంగాల్ స్వదేశీ కెమికల్ స్టోర్స్ స్థాపించారు.
1) ఎ, బి సరైనవి 2) బి, సి సరైనవి
3) బి, సి, డి సరైనవి 4) అన్నీ సరైనవి
జవాబు: 3

ప్రతిభ

'దేశ భక్తుల్లో రాజు'గా పేరుగాంచింది...?



- రచయిత
బి. నాగరాజు
అసిస్టెంట్ ప్రొఫెసర్

14. 'ఇండియా' అనే పత్రికను ప్రారంభించింది ఎవరు?
1) విలియం వెడ్డర్‌బర్న్ 2) జార్జి యూలె
3) దాదాభాయ్ నౌరోజీ 4) చార్లెస్ బ్రాడ్‌లా

15. 1924 లో గాంధీజీ అధ్యక్షత వహించిన కాంగ్రెస్ సమావేశం ఏది?
1) వార్ధా 2) గయ 3) కలకత్తా 4) బెల్గాం

16. భారతదేశానికి స్వాతంత్య్రం వచ్చినప్పుడు కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్నదెవరు?
1) గాంధీజీ 2) నెహ్రూ
3) జె.బి. కృపలానీ
4) భోగరాజు పట్టాభి సీతారామయ్య

17. మితవాద యుగానికి సంబంధించి కిందివాటిలో సరైన అంశం?
1) గోపాలకృష్ణ గోఖలే మితవాద నాయకుడు.
2) ప్రార్థన, విజ్ఞప్తి, నిరసన విధానాలు అనుసరించారు.
3) వెల్బీ కమిషన్‌ను నియమించారు.
4) రొట్టె కోసం పోరాడిన మితవాదులు రాళ్లు కూడా సంపాదించ లేకపోయారని తిలక్ విమర్శించారు.

18. బ్రిటిష్ పాలనను భారతదేశం మీద నిరంతరం సాగుతున్న విదేశీ దండయాత్రగా వ్యాఖ్యానించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) బాలగంగాధర తిలక్
3) లాలాలజపతిరాయ్ 4) బిపిన్ చంద్రపాల్

19. వాయిస్ ఆఫ్ ఇండియా పత్రికను, భారత తంతి సమాచార సంఘాన్ని స్థాపించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) ఎ.ఒ. హ్యూమ్
3) గోపాలకృష్ణ గోఖలే 4) ఆర్.సి. దత్

20. భారత జాతీయ కాంగ్రెస్‌కు ఆ పేరు సూచించింది ఎవరు?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) డబ్ల్యూ.సి. బెనర్జీ
3) దాదాభాయ్ నౌరోజీ 4) గోపాలకృష్ణ గోఖలే

21. బ్రిటన్ పార్లమెంటుకు ఎన్నికైన తొలి భారతీయుడిగా పేరొందిన దాదాభాయ్ నౌరోజీ ఏ నియోజకవర్గం నుంచి గెలిచారు?
1) సెంట్రల్ ప్రావిన్సెస్ 2) సెంట్రల్ ప్రిన్స్‌బరి
3) సెంట్రల్ బ్రిస్టల్ 4) ఏదీకాదు

22. 'స్వదేశీ' అనే పదాన్ని తొలిసారిగా తీర్మానించింది, ప్రతిపాదించింది ఎవరు?
1) అరవిందో ఘోష్ 2) స్వామి వివేకానంద
3) దాదాభాయ్ నౌరోజీ
4) స్వామి దయానంద సరస్వతి

23. 1892 భారత కౌన్సిళ్ల చట్టాన్ని 'బిక్షగాడి జీవితం లాంటిది' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) గోపాలకృష్ణ గోఖలే 4) ఫిరోజ్ షా మెహతా

24. 'ఎ నేషన్ ఇన్ మేకింగ్' అనే గ్రంథ రచయిత ఎవరు?
1) సురేంద్రనాథ్ బెనర్జీ 2) బిపిన్ చంద్రపాల్
3) లాలాలజపతిరాయ్ 4) దాదాభాయ్ నౌరోజీ

25. మహారాష్ట్ర సోక్రటీస్‌గా బిరుదు పొందిన వ్యక్తి ఎవరు?
1) నానా ఫడ్నవీస్ 2) తిలక్
3) ఫిరోజ్ షా మెహతా 4) గోపాలకృష్ణ గోఖలే

26. రాజద్రోహ నేరంపై అరెస్ట్ అయిన తొలి భారతీయుడు ఎవరు?
1) తిలక్ 2) లాలాలజపతిరాయ్
3) భగత్‌సింగ్ 4) చంద్రశేఖర్ ఆజాద్



27. 1905 లో 'సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ' అనే సంస్థను స్థాపించింది ఎవరు?
1) గోపాలకృష్ణ గోఖలే 2) తిలక్
3) భగత్‌సింగ్ 4) సురేంద్రనాథ్ బెనర్జీ

28. గోపాలకృష్ణ గోఖలేను 'భారతదేశపు వజ్రం'గా పేర్కొన్నది ఎవరు?
1) గాంధీజీ 2) తిలక్
3) దాదాభాయ్ నౌరోజీ 4) కె.ఎం. ఫణిక్కర్

29. 1905 లో అతివాదం తలెత్తడానికి కారణం కాని అంతర్జాతీయ సంఘటన ఏది?
1) ఇటలీ అబీసీనియా చేతిలో ఓడిపోవడం
2) రష్యా జపాన్ చేతిలో ఓడిపోవడం
3) రష్యాలో శూన్యవాదం తలెత్తడం
4) 1905 లో కర్జన్ బెంగాల్ విభజన చేయడం

30. 1858 విక్టోరియా మహారాణి ప్రకటనను భారతదేశంలో మానవ హక్కుల మాగ్నా కార్టాగా పేర్కొన్నది ఎవరు?
1) ఫిరోజ్ షా మెహతా 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) గోపాలకృష్ణ గోఖలే 4) దాదాభాయ్ నౌరోజీ

31. 'దేశ భక్తుల్లో రాజు'గా పేరొందిన జాతీయ నాయకుడు ఎవరు?
1) తిలక్ 2) లాలాలజపతిరాయ్
3) బిపిన్ చంద్రపాల్ 4) భగత్‌సింగ్

32. అమెరికా నుంచి హోంరూల్ ఉద్యమాన్ని నడిపిన నాయకుడు ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) బాలగంగాధర తిలక్
3) బిపిన్ చంద్రపాల్ 4) దర్శి చెంచయ్య

33. 1906 లో కలకత్తాలో శివాజీ ఉత్సవాలను రాజకీయ పండుగగా నిర్వహించిన వ్యక్తి ఎవరు?
1) బిపిన్ చంద్రపాల్ 2) అరవిందో ఘోష్
3) బాలగంగాధర తిలక్ 4) ఎవరూ కాదు

34. వందేమాతరం (ఉర్దూ), పీపుల్ (ఆంగ్లం) పత్రికలను నిర్వహించింది ఎవరు?
1) బాలగంగాధర తిలక్ 2) బిపిన్ చంద్రపాల్
3) లాలాలజపతిరాయ్ 4) శిశిర్‌కుమార్ ఘోష్

35. భారతదేశ పారిశ్రామికాభివృద్ధికి 'పైసా ఫండ్' ఏర్పాటు చేసింది ఎవరు?
1) బాలగంగాధర తిలక్ 2) గోఖలే
3) లాలాలజపతిరాయ్ 4) సుభాష్ చంద్రబోస్

36. మాజినీ (ఇటలీ)ని తన రాజకీయ గురువుగా పేర్కొన్న అతివాద నాయకుడు ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) బిపిన్ చంద్రపాల్
3) తిలక్ 4) లాలా హరదయాళ్

37. 'మనపై పడే ప్రతీ దెబ్బ ఆంగ్లేయులు స్వయంగా నిర్మించుకుంటున్న శవపేటికలోకి దిగుతున్న ఒక్కొక్క మేకు' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) ఆంధ్ర కేసరి 2) పంజాబ్ కేసరి
3) మైసూర్ పులి 4) లోకమాన్య

38. సర్వెంట్స్ ఆఫ్ పీపుల్ సొసైటీని 1921 లో స్థాపించిన నాయకుడు ఎవరు?
1) మదన్ మోహన్ మాలవీయ
2) లాలాలజపతిరాయ్
3) అరవిందో ఘోష్ 4) గోపాలకృష్ణ గోఖలే

39. న్యూ ఇండియా అనే ఆంగ్ల వార పత్రికను స్థాపించింది ఎవరు?
1) అనిబిసెంట్ 2) బిపిన్ చంద్రపాల్
3) అరవిందో ఘోష్ 4) అంబేడ్కర్

40. పాండిచ్చేరి యోగిగా పేరొందిన అతివాది ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) బాలగంగాధర తిలక్

41. వందేమాతర ఉద్యమ కాలంలో 'అమర్‌సోనార్ బంగ్లా' గీతాన్ని రచించింది ఎవరు?
1) బంకించంద్ర ఛటర్జీ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) లాలాలజపతిరాయ్

42. ఇండియన్ నేషనలిజం అనే గ్రంథ రచయిత ఎవరు?
1) తిలక్ 2) అరవిందుడు
3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) బిపిన్ చంద్రపాల్

43. వందేమాతర ఉద్యమ కాలంలో నెలకొల్పిన బెంగాల్ జాతీయ కళాశాల తొలి ప్రిన్సిపాల్ ఎవరు?
1) సుభాష్ చంద్రబోస్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) రాస్‌బిహారీ బోస్

44. ఏ రోజును జాతీయ సంతాప దినంగా పాటిస్తారు?
1) 1905 అక్టోబరు 6 2) 1905 అక్టోబరు 16
3) 1919 ఏప్రిల్ 6 4) 1909 ఏప్రిల్ 16

45. భారతదేశంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1853 2) 1883 3) 1886 4) 1892

46. భారత జాతీయ కాంగ్రెస్ తొలి నామం?
1) ఇండియన్ యూనియన్
2) ఇండియన్ అసోసియేషన్
3) ఇండియన్ నేషనల్ యూనియన్
4) ఇండియన్ నేషనల్ లీగ్

47. 1909 నాటి ఆలీపూర్ బాంబు కేసులో అరెస్టయిన అరవిందో ఘోష్‌ను నిర్దోషిగా నిరూపించింది ఎవరు?
1) చిత్తరంజన్ దాస్ 2) మోతీలాల్ నెహ్రూ
3) జవహర్‌లాల్ నెహ్రూ 4) తేజ్ బహదూర్ సప్రూ

48. ది లైఫ్ డివైన్, సావిత్రి గ్రంథాలను రచించింది ఎవరు?
1) అరవిందుడు 2) రవీంద్రుడు
3) తిలక్ 4) సుబ్రహ్మణ్య భారతి

49. ఢిల్లీలో స్వదేశీ/ వందేమాతర ఉద్యమానికి నాయకత్వం వహించిన వ్యక్తి ఎవరు?
1) తిలక్ 2) జోగేష్ చంద్ర ఛటర్జీ
3) సయ్యద్ హైదర్‌రజా 4) మోతీలాల్ నెహ్రూ

50. 1905 జులై 19 న బెంగాల్ విభజన జరిగింది. ఇది ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది
1) 1905 అక్టోబరు 16 2) 1906 అక్టోబరు 16
3) 1905 ఏప్రిల్ 6 4) 1906 ఏప్రిల్ 6

51. 1905 లో బెనారస్‌లో జరిగిన మొట్టమొదటి భారత పరిశ్రమల సమావేశానికి అధ్యక్షత వహించింది ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) ఎన్.ఎం. లోఖాండే
3) రమేష్‌చంద్ర దత్ 4) దాదాభాయ్ నౌరోజీ

జవాబులు

1-2	10-2	19-2	28-2	37-2	46-3
2-1	11-3	20-3	29-4	38-2	47-1
3-4	12-3	21-2	30-2	39-2	48-1
4-2	13-2	22-3	31-1	40-3	49-3
5-2	14-3	23-4	32-1	41-2	50-1
6-1	15-4	24-1	33-3	42-4	51-3.
7-3	16-3	25-4	34-3	43-3	
8-4	17-4	26-1	35-1	44-2	
9-3	18-1	27-1	36-1	45-3	

- Reddi Guruswamy

Q: Sir, I want to improve myself in good English. Please tell me the essay writing skill (is there any tricks).

A: First, plan your essay. That is, write down all the points you wish to include in your essay. Look at all the points carefully. If you find two or more points of the same kind, put them all together at one place, and renumber all the points. Then prepare a rough copy of the essay you want.

★ **Remember:** It should begin with an introduction of the topic. Suppose you are writing an essay on 'Corruption in India'. You begin with the definition of corruption, write how many forms of corruption can be there. In the next paragraph, explain each form of corruption. Then in the next para, write about the type of corruption that is most prevalent in India. In each paragraph, give specific examples of corruption of each type in India. Discuss them thoroughly. Then in the next paragraph, suggest the ways and means of eradicating corruption in India. Mention further, how long it will take to root out corruption in India. The last para is the concluding para, where you summarize the points you have discussed in detail. This is how you go about writing an essay. It, however, needs a lot of practice.

Pillalamarri Ashok

Q: Sir, where should we use "due to, owing to, because of"?

A: In the present-day English, you can use all of them anywhere you like, including at the beginning of a sentence.

Eg: Due to heavy rain, the college has been closed = Owing to heavy rain the college has been closed = Because of heavy rain, the college has been closed.

ప్రతిభ SPOKEN ENGLISH 954

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to: pratibhadesk@eenadu.net



Writer
- M. Suresan

I would rather die than...



- T. Parshuram, Karimnagar

Q: Sir, kindly explain about would and over. I can't understand both of them how to use.

A: Please note that explain is not followed by about. It is just 'explain'.

Uses of would:

1) In indirect speech, mostly would is used as the past form of will.
   Eg: He said, 'I will come'. Indirect speech: He said that he <u>would come</u>.

2) 'Would' in the question form expresses a formal and polite request (విన్నపం).
   Eg: Would you lend me your pen please?

3) 'Would' is sometimes used with the meaning of wish (కోరిక).
   Eg: I would he were here now. (= I wish he were....).

4) 'Would' sometimes expresses a preference (ఒకదానికంటే ఇంకొకదాన్ని ఎక్కువ ఇష్టపడటం).
   Eg: I would rather die than tell a lie.

5) 'Would' is used for unreal situations (ప్రస్తుతం అసాధ్యమైనవి).
   Eg: I would like to visit America. (not possible right now).

6) It expresses an improbable (ఇప్పుడు జరగని) condition:
   Eg: If he came here now, I would be happy. (No chance of his coming here now, and no chance of my feeling happy)

7) 'Would' with 'not' means refusal to do something.
   Eg: I would never do that in my life (ఎప్పటికీ చేయను).

- Sanjeev Naddunuri

Q: Sir please say in English -
వాళ్లు మా అందరినీ ఔట్ చేశారు.

A: They got / had all of us out.

'స్పోకెన్ ఇంగ్లిష్' పాత సంచికల కోసం చూడండి..
www.eenadupratibha.net

- Eswar

Q: Sir can we use 'as' after words like elected, considered, called and, appointed?
Ex: Eswar was appointed as CEO.

A: Usually 'as' is not used after, appoint, call, consider, elect and promote. However, nowadays, as is being used after 'appoint, elect and promote'. Strictly speaking it is wrong. The proper sentence is, 'Eswar was appointed CEO'.

Q: Sir can we use gerund after verbs like enjoy, admit, deny, stop, appreciate, regret, avoid and consider?

A: Enjoy, admit, deny and stop - these verbs are usually followed by either a <u>noun</u> or an '-ing' form (gerund).

Eg: I enjoyed the trip (noun).



★ I enjoyed spending (gerund) time with my friend. So is the case with admit, deny and stop.

Eg: a) He admitted his mistake (noun) / He admitted committing (gerund) the crime.

b) He denied participation (noun) in the party. He denied participating (gerund) in the crime. Sometimes 'deny' is followed by a clause beginning with 'that'.

Eg: He denied that he had stolen the book.

c) He has stopped his morning walks (noun). He has stopped taking (gerund) walking in the mornings.

★ Same is the case with appreciate, regret, avoid, and consider.

- Ashok Pyarasani

Q: Sir, why don't we use " to" in this sentence I am going to home?

A: That is a matter of usage (వాడుక). Usage is more powerful than grammar. Not using 'to' before home is a matter of usage.

Should conveys an...

- Madhusudhan, Chintalapudi

Q: Sir, please let me know the difference between similar and identical. How to use them?

A: If two or more things resemble one another in shape, and not necessarily in size, they are similar. Identical means being similar and of the same size exactly. If a child is similar to either of its parents, it resembles them, but they may not be the same size. Identical means that they are the same appearance, and the same size.

Q: Sir, please explain the following
1) How to use should and could?
2) What is the difference between urge and ask?

A: 1) Should is used i) as the future from the past (direct speech 'shall' becomes 'should' in indirect speech, sometimes would), especially in indirect speech, ii) it conveys an order/ duty/ necessity.

Eg: a) You should do it immediately (Order).
b) I should be at office by 10 (Duty).
c) I should be at the station by 10, or I will miss the train (Necessity).
d) It conveys probability too. **Eg:** He should be knowing about it (probably he knows about it).

✪ ***COULD*** is i) the past form of can. It means being able to do something in the past.
   Eg: He could help me (He had the ability to help me. (But he might or might not have helped me).
   Eg: I <u>thought</u> that he <u>could help</u> me.

ii) It is used in indirect speech too, in place of can.
   Eg: He said, 'I think he <u>can help</u> her'. **Indirect speech:** He said that he <u>could help</u> her.

iii) 'Could' expresses for probability.
   Eg: He could be dangerous (= it is probable that he will cause danger).

iv) 'Could' in the question form expresses the politest form of request.
   Eg: Could you please help me?

2) Urge = Ask very strongly. 'Urge' means encourage too. 'Ask' means simply telling somebody to do something.


Vocabulary

1. Appropriate = proper/ suitable (సరైన).
Eg: The title is appropriate for the movie
✪ Appropriate X Improper/ inappropriate (అనుచితమైన).
   Eg: His behaviour at the dinner was very inappropriate.

2. Discriminate = a) recognize the difference between (తేడా కనిపెట్టడం).
Eg: Pets can discriminate between their owners and others.
b) Treat people unjustly on the basis of their religion, sex etc. (మతం, లింగ భేదం లాంటి అంశాలను బట్టి వివక్ష చూపించడం).
   Eg: Present employment policies still discriminate against women.
✪ Discriminate X Impartiality/ justice. (నిష్పక్షపాతం/ న్యాయం)

3. Tenant = A person who takes land on lease or a house for rent (కౌలుదారుడు/ అద్దెకున్నవాళ్లు).
Eg: The tenant of the house is refusing to vacate the house.
✪ Tenant X Landlord / owner. (భూస్వామి/ సొంతదారు)

4. Sensible = Wise. (తెలివైన)



Eg: Her decision not to marry him is a sensible one.
✪ Sensible X Foolish.
   Eg: His decision to give up the job is foolish.

5. Prestigious = Causing respect and admiration / having high status (ప్రతిష్టాత్మకమైన)
   Eg: My friend holds a prestigious post in the government.
✪ Prestigious X insignificant (ప్రాముఖ్యం లేని, / modesty (నిరాడంబరత/ తక్కువైన).
   Eg: His earnings are insignificant.

చిగురిస్తున్న తీపి ఆశలు

జిల్లాలో గత రెండేళ్లుగా చేదెక్కిన చెరకు సాగు మళ్లీ విస్తరిస్తోంది. గత రెండేళ్లలో ఈ సాగు 35 శాతం తగ్గింది. దాని ప్రభావం గతేడాది పంచదార ఉత్పత్తిపై పడింది. వచ్చే సీజన్‌కు కూడా ఆశించిన విధంగా సాగు లేదు. కానీ ఇతర పంటల మద్దతు ధరల కారణంగా 2018-19 సీజన్‌కు చెరకు సాగు విస్తీర్ణం పెరిగే సూచనలున్నాయి. అందుకు విత్తన తోటల పెంపుదల ప్రధాన సూచికగా చెప్పవచ్చు.



ఏపుగా పెరిగిన చెరకు

న్యూస్‌టుడే, ఉయ్యూరు

జిల్లాలోని 38 మండలాల్లోని 501 గ్రామాల్లో 15,417 మంది రైతులు చెరకు సాగుచేస్తున్నారు. ఉయ్యూరు కేసీపీ కర్మాగారం పరిధిలో అత్యధికంగా సాగువుతోంది. గడేడాది ఈ కర్మాగారంలో కేవలం సుమారు 5 లక్షల టన్నుల చెరకు గానుగాడారు. 2017-18 క్రషింగ్ సీజన్‌లోనూ అయిదున్నర లక్షల టన్నులకు మించని పరిస్థితి ఉంది. మూడు కర్మాగారాల పరిధిలో కొంత పెరగుదల ఉంటుందని అంచనా. కానీ ఆపై సీజన్‌కు మాత్రం పరిస్థితి బాగుంటుందని విత్తన తోటలు సూచిస్తున్నాయి. దాంతో చెరకు పంటపై ఆశలు చిగురిస్తున్నారు.

కర్మాగారం	మండలాలు	గ్రామాలు	రైతులు
ఉయ్యూరు కేసీపీ	18	214	9906
లక్ష్మీపురం కేసీపీ	9	84	3574
హనుమాన్ జంక్షన్ డెల్టా	11	203	1937

సాగు తగ్గుదలకు కారణాలు

జిల్లాలో చెరకు సాగు తగ్గడానికి ప్రధానంగా 2015-16లో మినుముకు అత్యధిక ధర పలకడంతో రైతులు చెరకు సాగును తగ్గించి మినుము వైపు మళ్లారు. దాంతో 2016-17 క్రషింగ్ సీజన్‌కు చెరకు గణనీయంగా తగ్గిపోయింది. ఆ ఏడాది మినుము బస్తా ఐదువేల నుంచి ఒకేసారి పది నుంచి పన్నెండువేలకు వెళ్లింది. ఆ తరువాత ఏడాదిలో మినుముకు ఆశించిన ధర లేదు. దానికితోడు కేసీపీ కర్మాగారం రాయితీలు కూడా సంతృప్తికరంగా ఉండడంతో మొగ్గు చూపుతున్నారు.

రికార్డు స్థాయిలో విత్తన తోటలు

2018-19 చెరకు క్రషింగ్ సీజన్‌కు ఈ ఏడాది మే నుంచి జులై వరకు నాటిన విత్తన తోటలను పరిశీలిస్తే రైతులు కొంతమేర చెరకు పంట వైపు మళ్లినట్లు కనపడుతుంది. ఉయ్యూరు కేసీపీ చక్కెర కర్మాగారం పరిధిలో రికార్డు స్థాయిలో గత పదేళ్లలో ఏనాడు పడని విధంగా 1800 ఎకరాల్లో చెరకు విత్తన తోటల్ని రైతులు వేశారు. లక్ష్మీపురం కేసీపీ కర్మాగారం పరిధిలోనూ వంద నుంచి ఏడు వందలకు విత్తన తోటలు పెరిగాయని ఆయా కర్మాగారాల వ్యవసాయ విభాగం చెబుతోంది.

సీజన్ల వారీగా చెరకు సాగు విస్తీర్ణం(హెక్టార్లలో)

కర్మాగారం	2013-14	2014-15	2015-16	2016-17
ఉయ్యూరు	9896	10,140	9309	6966
లక్ష్మీపురం	3445	2316	2026	1420
హనుమాన్ జంక్షన్	3581	3623	2954	2198

2018-19 కి పెరిగే అవకాశం




ఈ ఏడాది క్రషింగ్ సీజన్‌లో గతేడాదికి కొంత అటు ఇటుగా గానుగాడటం జరుగుతంది. 2018-19 సీజన్‌కు జిల్లాలో చెరకు సాగు పంట్ట విస్తర్ణం పెరుగుతుంది. ఇతర పంటల ధరల ప్రభావం కారణంగా ఈ పరిస్థితి వస్తుందని అంచనా.

- సత్యనారాయణ, అసిస్టెంట్ కేన్ కమిషనరు

ఇవిగో ప్రోత్సాహకాలు

- చక్కెర కర్మాగారాల సిఫార్సు మేరకు బ్యాంకులు ఎకరాకు రూ.50 వేల నుంచి 60 వేల వరకు రుణ సౌకర్యం ఉంటుంది.
- చెరకు అభివృద్ధి మండళ్ల ద్వారా వ్యవసాయ పరికరాల అందజేత, రోడ్లు, డొంకలు అభివృద్ధి
- కర్మాగారాల వ్యవసాయ విభాగాల ద్వారా పంటల పరిశీలన, చెరకు సాగు మెలుకువల్ని వివరించడం జరుగుతుంది.
- చెరకు సాగులో ప్రధాన సమస్యగా ఉన్న నరికే కూలీల కొరత నివారించేందుకు కర్మాగారం వలస కూలీలను ఏర్పాటు చేస్తుండడం.
- కేసీపీ యాజమాన్యం ఎకరాకు రూ.15 వేలు పంట ప్రోత్సాహక రాయితీ ప్రకటించి చెరకు నాటిన 50 రోజులకు నగదు రూపంలో ఇవ్వడం.
- అధిక దిగుబడినిచ్చే వంగడాలైన వి.ఎం.ఆర్-8, వి.ఎం.ఆర్-2, ఐ.ఆర్.ఎం-3 రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చారు.
- యాంత్రీకరణ వైపు దృష్టిపెట్టడం.

2018-19 సీజన్‌కు పెరిగిన చెరకు విత్తన తోటలు



కొత్త వంగడాలపై దృష్టి



ప్రధానంగా చెరకు సాగులో యాంత్రీకరణ, దిగుబడుల్ని పెంచే వంగడాలు ఎంతో అవసరం. అందుకు అనుగుణంగా కేసీపీ యాజమాన్యం తనవంతు కృషి చేస్తోంది. ఇప్పటికే యాంత్రీకరణపై దృష్టిపెట్టి కొంత ఫలితం సాధించాం. కేసీపీ పర్యవేక్షణలో రెండు మూడు నూతన వంగడాల్ని రైతులకు అందించే క్రమంలో ముందుకెళుతున్నాం.

- జి.వెంకటేశ్వరరావు, సీవోవో, కేసీపీ

కార్యాలయాల నిర్మాణానికి మంత్రి ఉమా ఆదేశం

విజయవాడ సబ్‌కలెక్టరేట్, న్యూస్‌టుడే: విజయవాడలో జలవనరుల శాఖ కార్యాలయాల భవనాల నిర్మాణాలను వెంటనే చేపట్టాలని ఆ శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆదేశించడంతో శనివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఉద్యోగ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. విజయవాడ రాజధాని అయిన క్రమంలో వివిధ విభాగలకు చెందిన జలవనరుల శాఖ కార్యాలయాలకు భవనాలు సరిపోని పరిస్థితి నెలకొంది నగరంలోని మ్యూజియం రోడ్డులోని జలవనరుల శాఖకు చెందిన స్థలంలో కార్యాలయాల భవనాలను నిర్మించేందుకు గతంలో ప్రతిపాదనలను ఆమోదించినా, పనుల నిర్మాణంలో జాప్యం జరుగుతోంది. ఈక్రమంలో సదరు సమస్యను ఉద్యోగులు మంత్రి దృష్టికి తేగా, ఆరు నెలల్లో నిర్మాణాలను పూర్తి చేసేలా చూడాలని జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శికి సూచించారు. మంత్రి ఉమా స్పందించడం పట్ల ఉద్యోగ సంఘ జిల్లా అధ్యక్షుడు బి.చిరంజీవి రావు, కార్యదర్శి లంకేశ్వరరావు, నాయకులు జీవీఎం నాయుడు, సీహెచ్.సాయికిషోర్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

ప్రాచీన చరిత్ర గల శైవ బౌద్ధక్షేత్రం.. ఘంటసాల



డాక్టర్ ఎస్.పి.గైక్వాడ్‌కు గౌతమబుద్ధుని జ్ఞాపికను అందజేస్తున్న వెంకటరామకృష్ణ

ఘంటసాల, న్యూస్‌టుడే: ఘంటసాల ప్రాచీనచరిత్ర గల శైవ బౌద్ధక్షేత్రమని ముంబయికి చెందిన పీపుల్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ డాక్టర్ ఎస్.పి. గైక్వాడ్ తెలిపారు. 1945లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్థాపించిన సంస్థ అయిన పీపుల్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ బృందం శనివారం ఘంటసాలలోని బౌద్ధస్తూపాన్ని, బౌద్ధమ్యూజియంలోని బౌద్ధశిల్ప సంపదను పరిశీలించారు. జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి వెంకటరామకృష్ణ గౌతమబుద్ధుని జ్ఞాపికను గైక్వాడ్‌కు అందచేశారు. డాక్టర్ గైక్వాడ్ మాట్లాడుతూ ఘంటసాలలోని ప్రాచీన బౌద్ధస్తూపం మధ్యప్రదేశ్‌లోని కాంచీ బౌద్ధ మహాస్థూపాన్ని పోలి ఉండి అంతటి విశిష్టతను కలిగిన అరుదైన బౌద్ధస్తూపం అని అభివర్ణించారు. ఇంతటి ప్రాచీన చరిత్ర కలిగిన బౌద్ధప్రాశస్త్యాన్ని తెలిపే సూచికలను ప్రధానకూడళ్ల వెంబడి ఏర్పాటు చేయాలన్నారు. బుద్ధుడు బోధించిన పంచశీలసూత్రాలను అనుసరిస్తే విశ్వశాంతి సిద్ధిస్తుందన్నారు. కార్యక్రమంలో ముంబయికి చెందిన పీపుల్స్ ఎడ్యుకేషనల్ బృందం సభ్యులు బౌద్ధగురువు ఉపగుప్తమహాధీర బంతేజీ, లక్ష్మణ్‌గాడ్గే, అశోక్ సేన్ సాగర్, బలేరావు, యశ్వంత్‌గార్గే, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యసభ సభ్యుడు రాపోలు ఆనందభాస్కర్‌కు సన్మానం

గవర్నర్‌పేట (విజయవాడ), న్యూస్‌టుడే: రాజ్యసభ సభ్యులు రాపోలు ఆనందభాస్కర్‌ను శనివారం ఉదయం శ్రీ మార్కండేయ పద్మశాలీయ సేవా సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు. వ్యక్తిగత పనులపై నగరానికి వచ్చిన ఆయనను మహాత్మాగాంధీరోడ్డులోని ఒక హోటల్‌లో శ్రీమార్కండేయ పద్మశాలీయ సేవా సంఘం అధ్యక్షుడు ఉద్దంటి సురేష్ నేతృత్వంలో సభ్యులు కలుసుకున్నారు. సంఘం నిర్వహిస్తున్న కార్యక్రమాలను ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో చుక్కల వెంకటరమణ, పందిరి నూకరాజు, కోలంటి రవికుమార్, గోలి వీరవెంకట రమేష్, చుక్కల నానాజీ తదితరులు పాల్గొన్నారు.



ఆనందభాస్కర్‌ను సన్మానిస్తున్న సంఘం సభ్యులు

ఉపాధ్యాయులకు ప్రతిభా పురస్కారాలు



పురస్కారాలు పొందిన ఉపాధ్యాయులతో శ్రీను తదితరులు

పటమట, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు ఉత్తమ ఫలితాలు సాధిస్తూ ప్రభుత్వ పాఠశాలల గౌరవాన్ని పెంచుతున్న ఉపాధ్యాయులకు ప్రతిభ పురస్కారాలను అందజేస్తున్నట్లు పీఆర్‌టీయూ కృష్ణా జిల్లా అధ్యక్షుడు డి.శ్రీను అన్నారు. 2016-17 సంవత్సరంలో ప్రభుత్వ, జిల్లా పరిషత్ పాఠశాలల్లో నూరు శాతం ఫలితాలు సాధించిన ఉపాధ్యాయులను పటమటలంకలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శనివారం ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ఉత్తమ ఫలితాలు సాధించిన ఉపాధ్యాయులు జి.పద్మజ, టి.శిరీషకుమారి, కె.భారతి, పి.సుజాత, కె.పద్మ వీటిని అందుకున్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ నాయకులు కె.శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు పద్మలత పాల్గొన్నారు.

కల్తీలు, అక్రమాలపై ఉక్కుపాదం

- జిల్లాలో 191 బెల్టుషాపుల మూసివేత
- అక్రమంగా నిల్వచేసిన బియ్యం, నూనె భారీగా స్వాధీనం
- కాలం చెల్లిన మందులు, నిషేధిత గుట్కా అమ్మితే ఊరుకోం
- హెచ్చరించిన కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

ఈనాడు, విజయవాడ

కల్తీలు, అక్రమాలు, బెల్ట్‌షాపులు, అనధికారిక ఇసుక రవాణాపై ఉక్కుపాదం మోపి అణచివేస్తున్నామని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం వెల్లడించారు. ఇప్పటివరకూ వందల మందిపై కేసులు నమోదు చేశామన్నారు. విజయవాడలోని కలెక్టరు క్యాంప్ కార్యాలయంలో ఎక్సైజ్, తూనికలు కొలతలు, పౌరసరఫరాలు, డ్రగ్ కంట్రోల్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అనధికారికంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై ఎక్కడికక్కడ దాడులు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటివరకూ 191 బెల్ట్ షాపులు, 16 లింకు రిటైల్ షాపులను మూసి 1897 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. పది వాహనాలను సైతం సీజ్ చేశామన్నారు. ప్రజలకు బెల్ట్‌షాపులపై మరింత అవగాహన కల్పించేందుకు ప్రతి గ్రామంలోనూ సభలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. మైకుల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ప్రజలు సైతం వీటిపై అధికారులకు సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

✦ 15 ఇసుక లారీల సీజ్: ఇసుకను అక్రమంగా తరలిస్తూ వినియోగదారులకు అధిక ధరకు విక్రయిస్తున్న 15 లారీలను ఇప్పటివరకూ సీజ్ చేసినట్టు కలెక్టర్ తెలిపారు. అనధికారికంగా ఇసుకను నిలువ ఉంచిన ఎనిమిది కేంద్రాలను మూసివేశామన్నారు. రెవెన్యూ, పోలీసు, మైన్స్ అధికారులు కలిసి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందంగా ఏర్పడి తనిఖీలు చేస్తున్నారన్నారు. ఇసుకను అందరికీ అందుబాటులో ఉండేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటోందన్నారు. దీనిలోభాగంగా కేవలం ఇసుక తవ్వకం, లోడింగ్, రవాణా ఛార్జీలను నామమాత్రంగా వసూలు చేయాలన్నారు. ఎవరైనా అధిక ధరలు వసూలు చేస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

✦ నిషేధిత గుట్కా అమ్మితే జిల్లా బహిష్కరణ: నిషేధిత గుట్కా, పొగాకు ఉత్పత్తుల అమ్మకాలు నిర్వహించే వారిని వదిలిపెట్టేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. వీరిపై కేసులు పెట్టడంతో పాటు జిల్లా నుంచి బహిష్కరిస్తున్నామన్నారు. మచిలీపట్నంకు చెందిన గిల్లి కిషోర్ అనే వ్యక్తిని ఇప్పటికే బహిష్కరించామన్నారు. మచిలీపట్నంలో గుట్కా అమ్మకాలు సాగిస్తూ గత గురువారం దొరికిన పోల నాగరాజు, ఇనాము శ్రీను, అబ్దుల్ అజీజ్‌లపై కేసులు నమోదు చేసినట్లు లక్ష్మీకాంతం వెల్లడించారు.

✦ బియ్యం అనధికార నిల్వలపై దాడులు: జిల్లాలోని పలు ప్రాంతాల్లో అనధికారికంగా నిల్వ ఉంచిన బియ్యం మిల్లులపై పౌరసరఫరాలశాఖ అధికారులు దాడులు నిర్వహించి స్వాధీనం చేసుకుంటున్నట్టు కలెక్టర్ వెల్లడించారు. ఇప్పటివరకూ పామర్రులోని బొండా ప్రభుకుమార్‌కు చెందిన లక్ష్మీ నారాయణ రైస్‌అండ్‌స్టోర్ మిల్లు, వెంకటేశ్వరా రైస్ అండ్ స్టోర్ మిల్లులపై దాడి చేసి రూ.2.08లక్షల విలువైన 80.25 క్వింటాళ్ల బియ్యం సీజ్ చేశామన్నారు. మచిలీపట్నంలోని మాటూరి బాపన్నరావు సన్స్‌కు చెందిన షాపులో రూ.39.24లక్షల విలువైన 56,293కిలోల ఇడిబుల్ ఆయిల్, విజయవాడ వన్‌టౌన్‌లోని చెన్నగిరి పద్మనాభరావు కిరాణాషాపులో రూ.52.98వేల విలువైన 796కిలోల ఇడిబుల్ ఆయిల్‌ను సీజ్ చేసినట్టు కలెక్టర్ తెలిపారు.

✦ కాలం చెల్లిన మందులు అమ్ముతున్నారు: కృష్ణా జిల్లాలో పలువురు మెడికల్ షాపుల నిర్వాహకులు కాలం చెల్లిన మందులు అమ్ముతున్న విషయం తనిఖీలలో బట్టబయలైంది. జిల్లాలో 47 షాపులను ఔషధ నియంత్రణ అధికారులు తనిఖీలు చేయగా.. ఏడు షాపుల్లో కాలం చెల్లిన మందులు దొరికాయి. ఈ ఏడు షాపుల లైసెన్సులను రద్దు చేసినట్టు లక్ష్మీకాంతం వెల్లడించారు.

✦ అధిక ధరలపై 50 కేసులు: గడువు తీరిన వస్తువులు, ఆహార పదార్థాలను విక్రయిస్తున్న, అధిక ధరలకు అమ్ముతున్న దుకాణ యజమానులపై 50 కేసులను నమోదు చేశారు. వీరికి రూ.2.15లక్షలను స్టాంపిగ్ ఫీజుగానూ, రూ.1.50లక్షల కాంపౌండ్ ఫీజుగా వసూలు చేసినట్టు తెలిపారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి నాగేశ్వరరావు, విజిలెన్స్ డీఎస్పీ ఆర్.విజయపాల్, తూనికలు కొలతలశాఖ ఇన్స్‌పెక్టర్ పి.స్వర్ణ, డ్రగ్ ఇన్స్‌పెక్టర్లు ఇ.సాంబశివరావు, ఎన్.కళ్యాణి, సిహెచ్.లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

పోలవరం ప్రాజెక్టు వ్యయాన్ని కేంద్రమే భరించాలి

పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి అఖిలపక్ష నాయకుల వినతిపత్రం

సూర్యారావుపేట (విజయవాడ), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం పోలవరం ప్రాజెక్టు పూర్తి వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వమే బేషరతుగా భరించాలని కృష్ణా డెల్టా పరిరక్షణ సమితి కోరింది. శనివారం ఉదయం మహాత్మాగాంధీ రోడ్డులోని ఒక హోటల్‌లో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ (జలవనరులు) ఛైర్మన్ హుకుంసింగ్ ఇతర సభ్యులను కృష్ణాడెల్టా పరిరక్షణ సమితి కన్వీనర్ కొలనుకొండ శివాజీ ఆధ్వర్యంలో అఖిలపక్ష నేతలు కలుసుకున్నారు. పోలవరం ప్రాజెక్టు సహా పలు అంశాలపై ఆయనకు వినతిపత్రం సమర్పించారు. పోలవరం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నిర్మాణబాధ్యతను అప్పగించినట్లు కేంద్రం చెబుతోందని అయితే 2010-11 ప్రాజెక్టు అంచనాల ప్రకారం రూ.16,010.45 కోట్లు మాత్రమే భరిస్తామనటం సరికాదన్నారు. ఐదేళ్ల కాల వ్యవధిలో ప్రాజెక్టును పూర్తి చేయకపోతే ఇచ్చిన ఆర్థిక సాయాన్ని అప్పుగా పరిగణిస్తామని షరతులు విధించటాన్ని ఖండించారు. ప్రస్తుతం శ్రీశైలం, నాగార్జునసాగర్ రిజర్వాయర్లలో 25 శాతం కూడా నీరు చేరలేదని ఈ పరిస్థితుల్లో పోలవరం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి గోదావరి జలాలను వినియోగించుకోవటం తప్ప గత్యంతరం లేదన్నారు. గంగానది ప్రక్షాళనకు రూ.20వేల కోట్లు మంజూరు చేసిన కేంద్రం, విభజన చట్టం ప్రకారం జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరానికి తగిన విధంగా నిధులు మంజూరు చేయకుండా తాత్సారం చేయడం సరికాదన్నారు. అమరావతి నుంచి మురుగునీరు కృష్ణానదిలో కలవకుండా మురుగునీటి శుద్ధి ప్లాంట్లను, నదిఘాట్లను ఏర్పాటు చేయాలని కొలనుకొండ శివాజీ తదితర అఖిల పక్ష నాయకులు కోరారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు మల్లాది విష్ణు, కాంగ్రెస్ నాయకులు నరహరశెట్టి నరసింహారావు, రైతు సంఘం నాయకులు వై.కేశవరావు, యలమందరావు, అల్లం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



హుకుంసింగ్‌కు వినతిపత్రం ఇస్తున్న కొలనుకొండ శివాజీ, మల్లాది విష్ణు, వై.కేశవరావు తదితరులు

ఏటిపట్టు గ్రామాల్లో విద్యుత్తు తీగల పరిశీలన

నందిగామ, న్యూస్‌టుడే: మండలంలోని ఏటిపట్టు గ్రామాల్లో విద్యుత్తు తీగలను విజయవాడ డివిజన్ ట్రాన్స్‌కో డీఈ సుధాకర్ శనివారం పరిశీలించారు. 'ఈనాడు'లో శనివారం 'ఏటిపట్టు...విద్యుత్తుంటే ఒట్టు' శీర్షికతో ప్రచురితమైన కథనంపై ఆయన స్పందించారు. ఏడీఈ శివనాగేశ్వరరావు, ఇతర అధికారులతో కలిసి తొర్రగుడిపాడు, గోళ్లమూడి, రుద్రవరం, సోమవరం తదితర గ్రామాల్లో తీగలను పరిశీలించారు. పొలాల్లో లైన్లకు అడ్డంగా ఉన్న సుబాబుల్, ఇతర చెట్ల కొమ్మలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. నందిగామ వంతెన వద్ద మునేరులో తీగను పరిశీలించారు. అనంతరం ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. ఏటిపట్టు గ్రామాల్లో విద్యుత్తు సమస్య ఉందని, పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మునేరులో 52 మీటర్ల ఎత్తులో టవర్లు నిర్మించడానికి నిధులు మంజూరయ్యాయన్నారు. ఈ నెలాఖరు కల్లా పనులు ప్రారంభిస్తామన్నారు. టవర్లు నిర్మిస్తే సమస్య పరిష్కారమవుతుందని చెప్పారు. ఇదిలా ఉండగా పొలాల్లో విద్యుత్తు లైన్లకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు పనులు చేపట్టారు.





మాట్లాడుతున్న డీఈ సుధాకర్

విద్యుత్ సరఫరా మెరుగుకు చర్యలు

ఏటిపట్టు గ్రామాల్లో విద్యుత్తు సరఫరా మెరుగుకు చర్యలు తీసుకుంటున్నట్లు జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాంరాజగోపాల్ వెల్లడించారు. శనివారం ఆయన 'న్యూస్‌టుడే'తో ఫోన్లో మాట్లాడారు. సమస్యపై ట్రాన్స్‌కో ఎస్ఈ, డీఈలతో మాట్లాడినట్లు చెప్పారు. మునేరు వరదకు లైన్ మరమ్మతులు రాకుండా టవర్లు మంజూరు చేశారన్నారు. వ్యవసాయానికి, గృహావసరాలకు విద్యుత్తు సరఫరా మెరుగుపర్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. - **ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్**

మేరు (దర్జీ) అవివాహితులకు సువర్ణావకాశం

నేడు ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ఉచిత రిజిస్ట్రేషన్ కార్యక్రమం

ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ఆధ్వర్యంలో మేరు (దర్జీ) అవివాహితులైన యువతీ యువకుల కోసం ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించడం జరిగింది. దీని ద్వారా వివాహ సంబంధాలను చూసుకోవడం మరింత సులభతరం అవుతుంది. ఆసక్తిగల యువతీ యువకులు, తల్లిదండ్రులు వధూవరుల వివరాలను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడంతోపాటు సందేహాలను నివృత్తి చేసుకోవడం కోసం ఈరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ దిగువ చిరునామాలో సంప్రదించవచ్చు.

ఆర్.కె. టైలర్స్, డా. శరత్‌బాబు ఆసుపత్రి ఎదురుగా, కె.ఎల్.రావు నగర్ (చిట్టినగర్), విజయవాడ. ఫోన్ నెంబరు 80080 03509, 91000 58128, 0866 - 2494979.

వరుడు లేక వధువులకు సంబంధించిన కార్డు సైజు ఫొటో మరియు గుర్తింపు కార్డు (ఆధార్/ఓటర్/డ్రైవింగ్ లైసెన్స్/పాస్‌పోర్టు) తప్పక వెంట తీసుకురావాలి.

నిలిచిన రాకపోకలు



పల్లెంపల్లి కాజ్‌వే వద్ద పొంగిపొర్లుతున్న వాగు

పల్లెంపల్లి(వీరులపాడు)న్యూస్‌టుడే: మండలంలోని పల్లెంపల్లి-దాములూరు గ్రామాల మధ్య వైరా నదికి భారీగా వరద రావడంతో వీరులపాడు-నందిగామ మండలాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. కంచికచర్ల, మధిర మీదుగా వెళ్లాల్సి వస్తోంది. ప్రస్తుతం వీరులపాడు మండలం నుంచి వెళ్లేవారు గండేపల్లి మీదుగా కీసర చేరుకుని నందిగామకు వెళ్లాల్సి రావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నూతనంగా నిర్మిస్తున్న వంతెన పనులు పూర్తయినా రెండు వైపులా అప్రోచ్‌కు కావలసిన భూసేకరణలో జాప్యం నెలకొంది.

నెట్టింటి నుంచి నట్టింటికి...

న్యూస్‌టుడే, అమరావతి ఫీచర్స్

విజయవాడ నగరంలోని మధ్య, ఎగువ తరగతి కుటుంబాలు నివసించే ఓ ప్రాంతం. అక్కడ సుధాకర్ కుటుంబం ఓ ఫ్లాట్ కొనుగోలు చేసి, చేరింది. ఇల్లంతా చాలా అందంగా ఉంది. అయినా, ఆయన శ్రీమతి మొహంలో ఏదో తెలియని వెలితి. సుధాకర్ కారణమడిగితే.. అంతా బాగుంది, పచ్చదనం లేదండీ అని బాధపడింది. ఆ రోజు రాత్రి కలత నిద్రతో సరిపెట్టుకున్న శ్రీమతిని, ఉదయం లేచేసరికి లాన్ మొత్తం పరచుకున్న పచ్చదనం, రకరకాల పూల మొక్కలు నవ్వుతూ పలుకరించాయి. శ్రీమతి ఆశ్చర్యానందాలతో ఎలా సాధ్యమైందని అడిగింది? మీరూ తెలుసుకోవాలనుకుంటున్నారా... ఇంకెందుకు ఆలస్యం.. ఈ కథనం చదవండి.. సమాధానం తెలుసుకోండి.. మీ ఇంటినీ పచ్చదనంతో పరిచేయండి...

పచ్చని గడ్డి పరుపు... వెచ్చని టీ... నవ్వుతూ పలుకరించే పూలు.. ఊసులాడే మొక్కలు... రా రా రమ్మని పిలిచే పైడి గాలి... వీటి మధ్య ఓ చక్కటి పాట.. మంచి పుస్తకం... శ్రీమతి, పిల్లలు ఉంటే.. అంతకంటే ఆనందం ఏముంటుంది. ఇదంతా మన ఇంట్లోనే అయితే ఇక చెప్పేదేముంది. కాంక్రీట్ అడవిలో ఇది సాధ్యమంటే మీరు నమ్మాల్సిందే. అందుకు అంతర్జాలం దోహదం చేస్తుంది. వివిధ రకాల విదేశీ, స్వదేశీ పూలు, పండ్ల మొక్కలతో పాటు... గడ్డి పరుపు అందుబాటులో వచ్చింది. అడుగుల మేర కొని.. ఇంట్లో పచ్చదనాన్ని పరచుకోవడమే. వినియోగదారుల అభిరుచికి తగ్గట్టు జాతీయ, అంతర్జాతీయ ఆన్‌లైన్ కంపెనీలు ఎన్నో రకాల మొక్కలు, పచ్చదనం పరుపులు అందుబాటులో వచ్చాయి.

ఇంట్లోనే మీకు నచ్చినట్టుగా..

ఇంటి ప్రహరీ మొదలుకుని ఎక్కడైనా.. ఎలాగైనా మొక్కలతో పచ్చదనాన్ని నింపుకునే అవకాశముంది. ఇంటి ఆవరణ, హాలు, వంటగది, విశ్రాంతి గది, పైఅంతస్తు, కిటికీలు, సమావేశ మందిరం.. ఇలా ఎక్కడైనా పచ్చదనం పరచవచ్చు. గతంలో ఇంటి ఆవరణ, ఖాళీ స్థలాల్లో మట్టి ఉంటేనే మొక్కలు పెరిగేవి. అందుకు సమయం కేటాయించాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ అవసరం లేకుండా.. ఉన్న కాస్తంత స్థలంలోనే కుండీల్లో తక్కువ ఎత్తులో పెరిగే మొక్కలు అందుబాటులో వచ్చాయి. హాలులో తీగ జాతి మొక్కలతో పచ్చదనం నింపుకునే సౌలభ్యం సమకూరింది. భవనం పైఅంతస్తులోనూ పచ్చని గడ్డి పరుపును నింపేయవచ్చు.


రూ.15 నుంచి రూ. వేల వరకు..

అంతర్జాలంలో రూ.15 నుంచి రూ.వేలు విలువ చేసే మొక్కలు, గడ్డి పరుపులు లభిస్తున్నాయి. మధ్య తరగతి కుటుంబాలకు అందుబాటు ధరల్లో రూ.99 నుంచి రూ.499 విలువ చేసే వివిధ రకాల విదేశీ, స్వదేశీ మొక్కలు ఉంటున్నాయి. ఆమెజాన్ తదితర వెబ్ సైట్లలో 40 శాతం రాయితీ కూడా లభిస్తుంది. వివిధ అంతర్జాతీయ కంపెనీలు ఇదే బాటలో రాయితీలు అందిస్తూ పచ్చదనం పెంపుదలకు దోహదపడుతున్నాయి.

❖ గడ్డి పరుపులు అడుగుల మేర లభిస్తాయి. మూడడుగుల నుంచి పదుల అడుగుల వరకు పరచుకోవచ్చు. ఈ గడ్డి పరుపులు రెండు నుంచి నాలుగేళ్ల వరకు తాజాగా ఉంటాయి. రోజూ ఉదయం కొన్ని నీళ్లు చిలకరిస్తే చాటు, తాజాదనంతో పాటు పచ్చదనం నవ్వుతుంది. అడుగు రూ.149 నుంచి నాణ్యతను బట్టి రూ.1000 వరకు ఉంటుంది.


ఏపీ సభాపతి కోడెల శివప్రసాదరావు ఇంటిపైన పచ్చదనం

పరచుకునే పచ్చదనం



అంతేగాదండోయ్ శుభకార్యాలు, విందులు, వినోదాల్లోనూ బహుమానంగా మొక్కలు ఇచ్చే సంస్కృతి నవ్యాంధ్ర ప్రాంతంలోని గుంటూరు, కృష్ణా జిల్లాల్లో పెరుగుతున్న నేపథ్యంలో.. నెట్టింటి నుంచి నట్టింట్లోకి పచ్చదనాన్ని చేరవేస్తున్న అంతర్జాల సైట్లను ఒకసారి చూద్దాం.

ఆహ్లాద లోగిళ్లుగా మార్చుకోవచ్చు

ఆకర్షిస్తున్న విదేశీ, స్వదేశీ మొక్కలు

పచ్చదనంపై పెరుగుతున్నఆసక్తి

ఆన్‌లైన్‌లో అన్నీ అందుబాటులో

ఈ మొక్కలైతే మేలు..

జేమ్స్ బోన్సాయ్, సైకస్, క్రోటాన్, పంపన్ వంటి విదేశీ మొక్కలు సరసమైన ధరకే లభిస్తున్నాయి. వీటితో పాటు ఆకాశమల్లె, సిల్వర్ ఓక్, ఆశోక, కొబ్బరి, సరుగుడు మొక్కల్ని ఇళ్లల్లో పెంచుకోవచ్చు. పచ్చదనంతో పాటు పూలు, పండ్లు.. ఆరోగ్యం పెంపొందించే మొక్కల్ని ఎక్కువమంది కొనుగోలు చేస్తున్నారు. ఇప్పుడు గడ్డి పరుపులకు మంచి డిమాండు వచ్చింది.

ఆన్‌లైన్‌లో మొక్కలు కొనుగోలు ఇలా..

స్మార్ట్‌ఫోన్‌తో పాటు పీసీ, ట్యాబ్ నుంచి మనకు కావాల్సిన మొక్కలు, గడ్డి పరుపులను కొనుగోలు చేసుకోవచ్చు. గూగుల్ సెర్చ్ ఇంజిన్‌లో మొక్కలు విక్రయించే సంస్థ వివరాలు నమోదు చేసి, లాగిన్ అయితే సరి. సాధారణ వస్తువుల మాదిరిగానే పచ్చదానాన్ని ఇంటిలో పరచుకోవచ్చు.

షరతులు వర్తిస్తాయి.. జాగ్రత్తలు తప్పనిసరి

ఏ కంపెనీ వస్తువు కొనుగోలు చేసే సమయంలోనైనా మనకు ఎదురయ్యేది, 'షరతులు వర్తిస్తాయి'. పచ్చదనం పెంపొందించే మొక్కల విషయంలోనూ దీన్ని పాటించాలి. ఆన్‌లైన్‌లో మొక్కల్ని కొనుగోలు చేసే ముందు మనం ఆర్డర్ చేసే కంపెనీ సరైనదా, కాదో తెలుసుకోవాలి.

❖ మొక్క ధర, వాటితో పాటు ఏం ఇస్తారో ఆర్డర్ చేసుకునే ముందుగానే పరిశీలించుకోవాలి. మొక్క ఎలా పెరుగుతుంది, వాటితో ఉపయోగాలు, ఇంట్లో ఎక్కడ పెట్టుకోవచ్చు, ఎలా సంరక్షించుకోవచ్చు, కుండీలు, పైఅంతస్తుల్లో వాటి పోషణకు ప్రత్యేకంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మొక్కల్ని విక్రయించే కంపెనీలు తెలియజేస్తాయి.

❖ గడ్డి పరుపులు నాణ్యతను బట్టి ఎక్కువ కాలం మన్నికనిస్తాయి. కొంత ఖరీదైనవి అందుబాటులో ఉన్నాయి. తాజాదనం ఎక్కువ కావాలంటే కొంత ఎక్కువ ధర పెట్టాలి.

❖ నగదు చెల్లింపులను జాగ్రత్తగా చేసుకోవాలి. మనం బుక్ చేసుకున్న ఆర్డర్, రవాణా తర్వాత సరైనదో కాదో చూసుకోవాలి. ఒకటి కోరుకుంటే, మరొకటివస్తే ఇబ్బందులు తప్పవు. ఏ దశలోనూ మనకు నష్టం ఉండదనే నమ్మకమున్న సంస్థలనే పచ్చదనం పెంపుదలకు ఎంచుకోవడం ఉత్తమం.




కనువిందు చేస్తున్న ఇంటిపైన పచ్చదనం

కొన్ని వెబ్‌సైట్లు మీ కోసం..

❖ 100 శాతం నాణ్యతతో మొక్కలు అందిస్తామంటూ ట్రీసేల్స్ కంపెనీ ముందుకొస్తుంది. హెచ్‌టీటీపీ://డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ట్రీసేల్స్.కామ్.ఏపీ/ అని క్లిక్ చేస్తే చాలు ఆ కంపెనీ సరఫరాచేసే మొక్కలు వాటి ధరలు, ఎలా బుక్ చేసుకోవాలి తదితర వివరాలు తెలుస్తాయి.

❖ ఆమెజాన్ కంపెనీ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఆమెజాన్.ఇన్..ట్రీస్, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఆమెజాన్.ఇన్.ఇండోర్ ప్లాంట్స్ ద్వారా మొక్కలతో పాటు బొన్సాయ్, బాంబో, గ్రీన్‌లక్కీ, గడ్డి పరుపులు దొరుకుతాయి.

❖ ఇంట్లోకి ఉపయోగపడే రకరకాల మొక్కలు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.మిర్రర్.సీఓ.యుకే.హౌస్ ప్రెసీస్ అందిస్తుంది.


ఇంటికి అందం తెచ్చే మొక్కలు

❖ మన దేశానికి చెందిన డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ప్లాంట్స్‌గురు.కామ్, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.డైలీ ఫ్రూట్.కామ్.ఏపీ సంస్థలు మొక్కలు, సీజనల్ మొక్కలు, కుండీలతో పాటు పోషకాలను అందజేస్తాయి.

❖ మన రెండు జిల్లాల్లో డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.హరితగిరి.కామ్, హెచ్‌టీటీపీఎస్://డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.మన్రిత.కామ్..షాప్.ఆన్‌లైన్, విజయవాడ.క్విక్కర్.కామ్, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.సులేఖ.కామ్..బోన్సాయ్.ప్లాంట్.డీలర్, హెచ్‌టీటీపీఎస్://నర్సరీ లైవ్.కామ్..ప్లాంట్స్ కంపెనీలు అందుబాటులో ఉన్నాయి.

❖ గుంటూరు, విజయవాడ నగరాల్లో పలు నర్సరీలతో పాటు ఇంటీరియర్ డెకార్ కేంద్రాలున్నాయి. వాటి నిర్వాహకులు భవంతులు, సాధారణ నివాస గృహాలు, కార్యాలయాలకు మొక్కలతో పాటు గడ్డి పరుపులు చేరవేస్తారు. మన అభిరుచికి తగ్గట్టు పచ్చదనంతో భవనాన్ని నింపేస్తారు.

జై కొడుతున్నారు...

పెరిగిన మట్టి వినాయక ప్రతిమల వినియోగం

ప్రజల్లో అవగాహన పెరిగి.. స్పష్టమైన మార్పు

ఇళ్లల్లో పర్యావరణహిత గణనాథుడికే ఓటు



వినాయక చవితి తర్వాత వచ్చే రసాయన కాలుష్యాన్ని అరికట్టాలంటే.. మట్టి ప్రతిమలను వినియోగించాలనే స్పృహ గత ఐదేళ్లలో విజయవాడ, గుంటూరు నగరాల్లో బాగా పెరిగింది. ప్రస్తుతం మట్టి ప్రతిమలకు భారీ డిమాండ్ ఏర్పడింది. ప్రభుత్వం, అధికారుల కంటే.. స్వచ్ఛంద సంస్థలు, కొన్ని యువ సంఘాలు మట్టి ప్రతిమలను వాడాలంటూ విపరీతంగా ప్రచారం చేయడం.. ఫలితాలనిస్తోంది. విజయవాడ దూండీ గణేశ సేవా సమితి వంటివి ముందుకొచ్చి భారీ మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించడం అందరిలోనూ ఆలోచనను రేకెత్తించింది. పర్యావరణ హిత గణపతికి జై కొట్టేవారి సంఖ్య పెరుగుతోంది.

ఈనాడు, అమరావతి

ఏటా పోలీసుల నుంచి అనుమతి తీసుకుని వీధుల్లో ఏర్పాటు చేసే వినాయక ప్రతిమలు 1200 వరకూ ఉంటున్నాయి. అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన వాటితో కలిపితే 2500 వరకు ఉంటాయి. ఐదేళ్ల కిందటి వరకూ అన్ని విగ్రహాలు ప్లాస్టరాఫ్ పారిస్‌తో చేసినవే ఉండేవి. ప్రస్తుతం విజయవాడలో ఏర్పాటు చేస్తున్న భారీ వినాయక ప్రతిమల్లో 20 శాతం మట్టి ప్రతిమలే ఉంటున్నాయి. ఉత్సవ నిర్వాహకులు మట్టి గణపతికి జై కొడుతుండడంతో.. తయారీదారులు పంథా మారుస్తున్నారు. గుంటూరు నగరంలో ఏటా రెండు వందల విగ్రహాల వరకూ అనుమతి తీసుకుని పెడుతుండగా.. అన్నీకలిపి రెండు వేల వరకూ విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారు. విజయవాడతో పోలిస్తే.. గుంటూరులో మట్టి విగ్రహాల వినియోగం తక్కువగా ఉంది. విజయవాడ, గుంటూరు నగరాల్లో పలు స్వచ్ఛంద సంస్థలు గత కొంతకాలంగా మట్టి గణపతి ప్రతిమల వినియోగంపై అవగాహన కల్పిస్తున్నాయి. దీంతో ప్రజలే వచ్చి మట్టి ప్రతిమలు కావాలని అడుగుతున్నారని సేవ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి అమర్ అక్బర్ వెల్లడించారు. సేవ్ సంస్థ ఏటా రెండు వేల మట్టి గణపతి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తోంది. బెంజిసర్కిల్, ఏలూరు రోడ్డు, బీఆర్‌టీఎస్ రోడ్డు, పెనమలూరు ప్రాంతాల్లో మట్టి విగ్రహాలను భారీగా ఉచిత పంపిణీ చేస్తున్నారు.

విగ్రహాల తయారీ పెరిగింది..

హైదరాబాద్‌లో హెచ్‌ఎండీఏ, కాలుష్య నియంత్రణ మండలి మట్టి విగ్రహాలను తయారుచేసి అమ్ముతున్నాయి. వాటి తరహా ధరలోనే ఇక్కడా.. అందించేందుకు కొన్ని సంస్థలు ప్రయత్నిస్తున్నాయి. దీని కోసం మట్టి విగ్రహాలలో పలు రకాలను ఎంపిక చేశారు. వాటిని ఆకర్షణీయంగా, సహజ రంగులతో తీర్చిదిద్దుతున్నారు. ఈ విగ్రహాలు హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. పెనమలూరు దగ్గరలో ఉన్న మన గ్రామం నుంచి చుట్టుపక్కల గ్రామాల వారు 50 వరకూ మట్టి ప్రతిమలను ఈ ఏడాది కొనుగోలు చేశారు. పర్యావరణహిత గణపతికి ఆదరణ పెరుగుతోందనడానికి ఇదే ప్రత్యక్ష నిదర్శనం. ఎవరికివారు తమ ఇంటిలో వినియోగించే బొమ్మ మట్టిదై ఉండాలనే నిర్ణయంతో ఉంటున్నారు. అందుకే.. రహదారులపై చిన్న ప్రతిమలు మట్టివే దర్శనమిస్తున్నాయి. మట్టి ప్రతిమలైతే.. నీటిలో కరిగిపోయేందుకు అవకాశం ఉండడం వల్ల వాటి వైపు మొగ్గు చూపుతున్నారు. మట్టి ప్రతిమలను తయారుచేసే సంస్థలు ఐదేళ్ల కిందటి వరకూ కేవలం పదుల సంఖ్యలోనే భారీ విగ్రహాలను తయారుచేసేవి. అవి కూడా తీసుకెళ్లేవాళ్లు ఉండేవారు కాదు. ప్రస్తుతం వందల్లో తయారుచేస్తున్నా.. వెంటవెంటనే అమ్ముడైపోతున్నాయని వెల్లడించారు.



విజయవాడ జింఖానా మైదానంలో రూపుదిద్దుకుంటున్న 72 అడుగుల మట్టి గణపతి

అధికారుల చొరవ చూపిస్తే..


విజయవాడ, గుంటూరుల్లో మట్టి విగ్రహాల వినియోగంపై అధికారుల చొరవ పెద్దగా ఉండడం లేదు. హైదరాబాద్‌లో మాదిరిగా ఇక్కడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మట్టి ప్రతిమల వినియోగంపై అవగాహన పెంచే కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం ఉంది. అవసరమైతే.. మట్టి ప్రతిమలను పెద్ద సంఖ్యలో తయారుచేయించి పంపిణీ చేస్తే.. కాలుష్యాన్ని చాలావరకూ నివారించేందుకు వీలుంటుంది. దీనివల్ల నిమజ్జనం తర్వాత వాటిని తొలగించేందుకు వినియోగించే ఖర్చు తగ్గుతుంది. మట్టి బొమ్మలైతే నీటిలో కరిగిపోతాయి. కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, ఇతర శాఖల సిబ్బందితో కలిసి అవగాహన పెంచే కార్యక్రమాలను ఎక్కువ చేపడితే ఫలితం బాగుంటుంది. రహదారులపై పందిరిలో ఏర్పాటు చేసే గణనాథులకు అనుమతి ఇచ్చే సమయంలో మట్టి ప్రతిమలను వినియోగించాలనే నిబంధనను అధికారులు అమలు చేయగలిగితే.. చాలా వరకూ రసాయన కాలుష్యాన్ని నివారించొచ్చు.

విజయవాడలో సర్వే చేపట్టగా..

తాజాగా విజయవాడ కేంద్రంగా పనిచేస్తున్న ఓ స్వచ్ఛంద సంస్థ చేపట్టిన సర్వేలో మట్టి గణపతి విగ్రహాలకు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలు వెలుగుచూశాయి. విజయవాడలో ఏర్పాటు చేస్తున్న వినాయక పందిరి నిర్వాహకులు మట్టి వినాయక ప్రతిమల గురించి ఏం అనుకుంటున్నారనే కోణంలో సర్వే చేశారు. పర్యావరణ పరిరక్షణ సమితి పేరుతో చేపట్టిన ఈ సర్వేలో విజయవాడ నగరంలో విగ్రహాలను ఏర్పాటు చేస్తున్న అనేక మంది నిర్వాహకులతో మాట్లాడారు. అయితే.. మట్టి విగ్రహం అనగానే ఒకేరకమైన ప్రతిమలు ఉంటున్నాయని, అదే ప్లాస్టరాఫ్ పారిస్‌తో అయితే ఆకర్షణీయంగా ఉంటున్నాయని పలువురు నిర్వాహకులు అభిప్రాయపడ్డారు. దీనికితోడు వీధుల్లో ఏర్పాటు చేసే విగ్రహాల విషయంలో నిర్వాహకుల మధ్య పోటీ వాతావరణం ఉంటోంది. నీ విగ్రహం గొప్ప.. నాది గొప్ప అనే పరిస్థితి అందరిలోనూ కనిపిస్తోంది. పక్కనున్న వాళ్లు ఏర్పాటు చేసిన విగ్రహం కంటే.. తమది పెద్దగా ఉండాలని కొందరు, ఆకర్షణీయంగా ఉండాలని మరికొందరు పోటీపడుతుంటామని వెల్లడించారు. మట్టి విగ్రహాలలో అంత ఆకర్షణీయమైనవి దొరకకపోవడం వల్ల.. తాము ప్లాస్టరాఫ్ పారిస్‌తో చేసినవి కొనుగోలు చేస్తున్నట్టు తెలిపారని సర్వే చేసిన స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు రఘురామ్ మాగులూరి వెల్లడించారు.


సహజ రంగులతో మట్టి వినాయకులు కళకళ

వందడుగుల శయన బుద్ధుడు



కృష్ణా జిల్లా ఘంటసాలలో రూ.1.5 కోట్లతో వందడుగుల పొడవు, 15 అడుగుల ఎత్తున్న శయన బుద్ధుని విగ్రహం ఏర్పాటు చేయనున్నారు. దీనికి సంబంధించిన రేఖాచిత్రాన్ని శనివారం కలెక్టర్ బి. లక్ష్మీకాంతం, జేసీ గంధం చంద్రుడు, జేసీ-2 మార్కండేయులు విజయవాడలో ఆవిష్కరించారు.



నవ్యాంధ్ర తీరం.. విహంగ విహారం

చీకటి తెర తీసుకొని... భానుడు బద్ధకంగా ఒళ్లు విరుచుకునే వేళ.. పక్షుల కిలకిలా రావాలు.. మదిని తాకుతుంటే.. పరవశించే ప్రకృతిని చూడటానికి.. రెండు కళ్లు చాలవు. విలక్షణ నైసర్గిక వాతావరణాన్ని సొంతం చేసుకున్న నవ్యాంధ్ర తీరం విభిన్న జాతుల విహంగాల వయ్యారాలకు వేదికగా మారుతోంది. రాష్ట్ర సరిహద్దు జగ్గయ్యపేట ప్రాంతంలో అరుదైన పక్షులు కనువిందు చేస్తున్నాయి. దశాబ్దానికిపైగా పేట ప్రాంతంలోని కృష్ణా తీరంతో పాటు పశ్చిమ కృష్ణాలోని జగ్గయ్యపేట పట్టణం, పరిసర గ్రామాలు వివిధరకాల పక్షులకు.. వలస కేంద్రాలను నెలకొల్పేందుకు వనరులను సూచిస్తున్నాయి. వందెకరాల ఊర చెరువుతో పాటు పలు వాగులు, నదీ సంగమాల్లో విహరిస్తున్న ఈ పక్షులను సంరక్షించుకోగలిగితే.. ప్రత్యేక పర్యటక కేంద్రంగా మారుతుందనడంలో సందేహం లేదు.

అలరిస్తున్న అరుదైన జాతులు

ఈ ప్రాంతానికి అరుదైన పక్షి జాతులు అరుదెంచుతున్నాయి. స్వదేశీతో పాటు విదేశీ పక్షులు కనిపిస్తుండటం విశేషం. లెస్సర్ విస్లింగ్ డక్స్, బ్లాక్ వింగ్‌డ్ స్టిల్స్, అసియన్ ఫిమేల్ కోయిల్, మైనా, పురివిప్పే నెమళ్లు, రంగులీనే పాలపిట్ట, ప్రత్యేకంగా కనిపించే హూపీ, ముద్దుగా కనిపించే గ్రీన్ బీ ఈటర్, భారీ ఆకారంలో ఉండే పెయింటెడ్ స్టాక్, అరుదైన షార్ట్ ఇయర్డ్ ఓల్, స్పాట్ బిల్డ్ పిలికాన్, బ్లూరాక్ థ్రష్, యల్లో వాగ్ టెయిల్, స్నేక్‌బర్డ్, వైట్‌బ్రోడ్ బుల్‌బుల్, విష్కర్డ్ టెర్న్, సన్‌బర్డ్, కుకూ, శాండ్‌పైపర్ వంటి పక్షులను గుర్తించారు.

★ పక్షి పరిశోధన తన ప్రవృత్తిగా మార్చుకున్న ఎల్‌ఐసీ అధికారి దాసరి విజయ్‌కుమార్ ఇప్పటికే వేలాది పక్షులపై లక్షలాది ఫొటోలను తన కెమెరాలో బంధించారు. వీటితో త్వరలోనే ఆయన ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయనున్నారు.

– న్యూస్‌టుడే, జగ్గయ్యపేట


అందాలొలికే లెస్సర్ విస్లింగ్ డక్స్


దాసరి విజయ్‌కుమార్


ఆసియన్ ఫీమేల్ కోయిల్


సన్‌బర్డ్


యల్లో వాగ్ టెయిల్


స్నేక్‌బర్డ్


వైట్‌బ్రోడ్ బుల్‌బుల్


గ్రీన్ బీ ఈటర్

THE EENADU WAY CLASSIFIEDS

EENADU CLASSIFIEDS

అమరావతి   ఆదివారం 20 ఆగస్టు 2017

INDEX

AGRIBUSINESS

రైతుమిత్రులకు శుభవార్త! రెగ్యులర్ పంటలువేసి చేతులు కాల్చుకునేకంటే అలోవెరా (కలబంద) సాగుతో అధిక లాభాన్ని పొందండి. పంట మేమే కొంటాం. ✆ 9491112639.

ప్రముఖ కంపెనీకి చెందిన శ్రీగంధం ఎర్రచందనం మలబారువేప, టేకు లభించును. మా ప్రత్యేకత 2 సం॥ సర్వీస్ & రీప్లేస్‌మెంట్. ✆ 97055 99599, 81850 37777.

శ్రీనివాసా ఫ్లోరమిల్: మినుములు, కందులు, శనగలు పొట్టు తీసి ఆడబడును. NTR సర్కిల్, పటమట, VJA. ✆ 93939 31929, 73064 41554.

POULTRY

Poultry కోళ్ళలో వచ్చే C.R.D. వ్యాధికి 3-5 రోజులలో ఆయుర్వేద నివారణ. హోమ్ డెలివరి, డా॥ శర్మ, గోమాత ఆర్గానిక్స్, వైజాగ్. 8978494227 / 7306219696.

AUTOMOTIVE

VEHICLES FOR SALE

Prime Auto ★ Used Cars Show Room Dr. NTR Health University Road, NH5, Ramavarappadu Ring, Vijayawada. ✆ 95501 22233, 0866 - 2452227/8.

Schoolbus for Sale 49 Seater Tata 2004 Model with good Running Condition Cont: 94410 59061, 98660 38465.



Ertiga ZDi -2015, Silver Colour ★ Skoda-2010 ★ Dzire ZDi - 2015 for Sale. Ph: 98483 50155.

చంటికార్స్– నిజాయితీకి నిదర్శనం. మా వద్ద అన్ని రకముల కార్లు అమ్మబడును మరియు కొనబడును. Opp: మెట్రో, రవీంద్రభారతి స్కూల్ రోడ్డు, మొగల్రాజపురం, విజయవాడ. ✆ 98664 47090, 98665 57090.

2011 మోడల్ Nissan Micra Topend వైట్‌కలర్ న్యూ బ్యాటరీ, న్యూ టైర్స్ ఎక్స్‌లెంట్ రన్నింగ్ కండీషన్‌తో అమ్మకం. ✆ 98663 14199.



కుశలవ ఫైనాన్స్ నందు AP36V 8989 (2003) 10 టైర్ల లారీ, AP12V 9838 (2009) లేలాండ్ 6 టైర్ల ట్యాంకర్, TVS Apache, Victor, TVS XL, Star City +, Hero HF Deluxe ద్విచక్ర వాహనములు అమ్మకమునకు కలవు. ✆ 99637 33456, 98856 61177.

DRIVING SCHOOLS

అమ్ములు స్మార్ట్ డ్రైవింగ్ స్కూల్ 2 +4 వీలర్ నేర్పించబడును. ★ Swift, Dezire A/C కార్లలో మీ ఇంటివద్దనే డ్రైవింగ్ నేర్పబడును. Cont: 93939 37780, 98853 65786.



మీ సొంత కారు మీద మీ కుటుంబ సభ్యుల పర్యవేక్షణలో 10 రోజులలో పూర్తి ఫండమెంటల్స్‌తో పూర్తి డ్రైవింగ్ నేర్పబడును. B.R. పండిట్, R.R. డ్రైవింగ్ స్కూలు సంప్ర ✆ 94412 46637.

BUSINESS SERVICES

Calling for Franchise Partner with us for Citys. One of the Leading Optical Store. Interested Parties Contact. ✆ 99492 63277.

COURIERS

USA, UK ఆస్ట్రేలియా మరియు ఇతర దేశాలలో ఉన్న బంధుమిత్రులకు మీ విలువైన వస్తువులు, బట్టలు, పచ్చళ్ళు, స్వీట్స్, డాక్యుమెంట్స్, మెడిసిన్స్, గిఫ్ట్స్ పంపబడును. కొరియర్ వరల్డ్. Ph: 96662 84646.

PRINTING SERVICES

ఫ్లాష్ ఫోటోస్టాట్: హైస్కూల్ రోడ్డు బస్‌స్టాప్, పటమట, విజయవాడ. ✆ 2550990. ★ AO బిగ్‌సైజ్ జిరాక్స్, ప్రాజెక్ట్ వర్క్స్, హై రిజొల్యూషన్ కలర్ స్కానింగ్, బ్లాక్ & వైట్ కలర్ ప్రింట్స్, శుభలేఖలు, ఇన్విటేషన్ కార్డులు, ID కార్డులు, ఫ్లెక్స్ బ్యానర్స్ ఆల్ ప్రింటింగ్ & బైండింగ్ వర్క్స్‌కు సంప్రదించండి.

WANTED DEALERS / AGENTS

తక్కువ పెట్టుబడితో టీ ప్యాకెట్లు అమ్మడం ద్వారా ఎక్కువ లాభం ఆర్జించండి. MSK Tea Co. 33B, Tvakoilst, Thiruvanmiyvr, Chennai-41, Near RTO Park. 09840072722/ 09003020592

చేపల మేతల కొరకు డీలర్స్ కావలెను. DOB వ్రప్పరీర్కు సుభ్రద్ర అవకాశం. 20% తో DOB 1 ఆగ్రినేట్ (20% అధికమైన) ప్రొడక్ట్ కొరకు. ✆ 70936 73914, 73964 44432.

ఆల్కలైన్ వాటర్ ప్యూరిఫైర్ డిస్ట్రిబ్యూటర్స్ AP లో కావలెను. జిల్లా స్థాయి డిస్ట్రిబ్యూటర్స్ ఎంపిక ఈ నెల 20న విజయవాడలో జరుగును. ఆసక్తి కలిగిన వారు సంప్ర॥ 7331125333

BUSINESS OFFER

Learn & Earn in Commodity, Stocks, Forx Trading with Low Brokerage Charges with Free online Technical Analysis Training. Ph: 97038 88872, www.mydemat.com

పేపర్ ప్లేట్, పేపర్‌గ్లాస్, మిషన్స్ ద్వారా నెలకు 30,000 సంపాదించే అవకాశం. తయారయిన వస్తువును మేమే కొంటాం. కోర్సుద్వారా ఎగ్రిమెంట్ చేయబడును. ✆ 99511 33331, భీమవరం.

Setup your Own Soft Skills Franchise with Min Investment & Earn Regular Income. perfectsoftskills.in ✆ 8639637042/ 9848741400

NSE Stock Market Trading Software & Algorithmic Trading Software 1st Time for Retail Traders. ✆ 97051 04377.

Goodnews For Internet Users Learn Affiliate & Youtube Earn 30K (PM) WWW.w3cashflow.com ✆ 9966322278/ 8374601125.

International Business Opportunity Independent Distributors Wanted for Large USA Based Health and Nutrition (Weight Control) Company Launched in India in 1999 Great Earning Potential Call: 92467 63656. Money Never Sleeps - Opportunity Never waits One Call can Change Your Life.

Wanted Distributers(free) for Multi Mobile recharge, DTH, Postpaid bills, Money Transfer services in one app 99514 04179.

శ్రీ గాయత్రి కుటీర పరిశ్రమ. ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హ్యాండ్‌మేడ్ హైడ్రాలిక్ మెషిన్స్ అగ్రిమెంట్‌పై కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి కొంటాం. సాయికృష్ణ థియేటర్ వద్ద, రాజమండ్రి. 98498 22423. (నో ఛార్జెస్)

FRANCHISE/ Training Centre OFFER

Dr. BR Ambedkar Technical Education is an autonomus body recognized by GOVT OF INDIA offering various skill development courses. DATE-BVSD certification in registered with MHRD, Planning Commission, QCI etc. Associating with us will have good and long term returns with affordable investment. Existing Centers / New Aspirants/ ITI Colleges / Paramedical Colleges / Educational Institutions/ Distance Education centers / Unemployed youth are preferred.

Courses Offering

Hotel & Tourism Management / Aviation & Hospatality / Fashion Design / Fire Safety/ Pre Primary Teacher Training / Computer Courses / Technical Courses (Electrical, Welding, Solar etc) / Health Care Courses / Women Oriented Courses.

Franchise Fee - Rs 10,000 - 30,000. Last Date to Apply: 27th August 2017

Ct: Srinivas, Director, Vizag. Mobile - 88855 86244, 93460 96009 www.date-bvsd.org

కార్తికేయ ఏజెన్సీస్. ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హ్యాండ్ మౌల్డింగ్ & హైడ్రాలిక్ మిషన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. Rjy, ✆ 99492 36236.

